## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం


Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:310 గురువారం జూన్ 11, 2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


## అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు

### నెహ్రూ రికార్డును తిరగరాసిని మోడీ



నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రేసేతర పార్టీ తరఫున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా పదేళ్లు పనిచేసి రికార్డు సాధించిన మోదీ.. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. ఈ రకంగా ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును నేటితో మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. బుధవారం తో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు వరుసగా 4,398 రోజులు పని చేశారు.

పేజి 2లో ▶

## ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

**మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము**



ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు ఇవని తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.

÷రిళిదీ రికార్డు..

## ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

### ప్రధాని మోడీకి చంద్రబాబు,లోకేశ్ శుభాకాంక్షలు

- మోదీకి ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి.
- 4,399 రోజుల నిరంతర పదవీకాలం.
- చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు.
- సంక్షేమం--అభివృద్ధి సమతుల్యతపై ప్రశంసలు.
- లోకేశ్: మోదీ రికార్డు అనితరసాధ్యం.
- ప్రధాని మోదీ 12 ఏళ్ల నిరంతర పదవీకాలం పూర్తి చేశారు.
- 4,399 రోజుల పాటు ఎన్నికైన ప్రధానిగా సేవలందించారు.



భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టి 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకోనున్న మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కొందరు నాయకులు దేశాన్ని పరిపాలిస్తారని, కొద్దిమంది మాత్రమే దాని గమనాన్ని మారుస్తారని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ 4,399 రోజుల నిరంతర పదవీ కాలంతో భారతదేశాన్ని ప్రతి స్థాయిలో పరివర్తన చేశారని కొనియాడారు. ఆయన భారతదేశానికి అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచారని, ఇది రికార్డు మాత్రమే కాదని ఆయన వ్యాఖ్యానించారు. నీటి కుళాయి నుంచి చంద్రయాన్ చంద్రుణ్ని చేరడం వరకు, పొలంలో రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులో సైనికుడి ధైర్యం వరకు ప్రతి రంగంలో దేశ విశ్వాసాన్ని, సామర్థ్యాలను బలోపేతం చేశారని చంద్రబాబు తెలిపారు. ప్రగతి ఫలాలు ప్రతి భారతీయుడికి చేరేలా చేశారని, సంక్షేమం-అభివృద్ధి మధ్య సమతుల్యతను కాపాడారని ప్రశంసించారు. అత్యంత బలహీనులకు మద్దతు అందిస్తూనే అవకాశాలను విస్తరించి, ఆర్థిక పునాదులను బలోపేతం చేసే సంస్కరణలను మోదీ మేళవించారని చెప్పారు. కరుణ, ఆశయం రెండూ కలిసి సాగగలవని ఆయన నిరూపించారని వ్యాఖ్యానించారు.

పేజి 2లో ▶

## స్టీల్‌ప్లాంట్ అనే పదం పలికేందుకు కూడా జగన్‌కు అర్హత లేదు

- స్టీల్‌ప్లాంట్‌పై జగన్‌కు మాట్లాడే అర్హత లేదన్న అనిత.
- సీఎం హోదాలో జగన్ ఎప్పుడూ స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లలేదని విమర్శ.
- కార్మికుల సమస్యలపై జగన్ స్పందించలేదని వ్యాఖ్య.
- మృతుల కుటుంబాలకు రూ.కోటికి పైగా పరిహారం.
- ప్రమాదాలపై రాజకీయ విమర్శలు తగవని అనిత సూచన.



2లో

## మంత్రి చెప్పినా వినరా?..

**తెనాలి మున్సిపల్ అధికారులపై నాదెండ్ల ఆగ్రహం**



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలోని తూర్పు కాల్వకట్ట రోడ్డులో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండ్రోజుల క్రితం ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు.. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోవడాన్ని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే వ్యర్థాలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్, సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

పేజి 2లో ▶

## 2027 వేసవి నాటికి మెడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పూర్తి

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్ల సిద్ధం
- నవంబర్-డిసెంబర్‌లో పునరుద్ధరణ పనుల ప్రారంభం



- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## భారతీరాజా మృతికి సిఎం రేవంత్ సంతాపం



నటుడు, దర్శకుడు పద్మశ్రీ భారతీరాజా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన భారతీరాజా దర్శకుడిగా, నటుడిగా విశేష ఖ్యాతి గడించారని ముఖ్యమంత్రి గారు గుర్తుచేసుకున్నారు. ఎన్నో వైవిధ్యభరితమైన, సందేశాత్మక చిత్రాలను వివిధ భాషల్లో తెరకెక్కించి భారతీయ చలనచిత్ర రంగానికి విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు. భారతీరాజా మరణం చలనచిత్ర రంగానికి తీరని లోటని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

- 'ఫార్మా హబ్' ఏర్పాటుకు పూర్తిస్థాయి సహకారం
- ఘనా ఉన్నత స్థాయి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న 'ఫార్మా హబ్'కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం సచివాలయంలో బుధవారం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది.

పేజి 2లో ▶

## ఉత్తర--దక్షిణ భావన దేశానికి ప్రమాదకరమన్న పవన్.

- సీఎం హోదాలో ప్రాంతీయ వ్యాఖ్యలు తగవని సూచన.
- విభజనవాదం దేశానికి మంచిది కాదని వ్యాఖ్య.
- యువతకు హేతుబద్ధ నాయకత్వమే కావాలన్నారు.
- ఏపీకి రూ.7,707 కోట్ల కేటాయింపుపై కేంద్రానికి కృతజ్ఞతలు.

2లో



# సిఎం సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు .



**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
బుధవారం ఫ్యూచర్ సిటీ కార్యాలయ ప్రారంభంకి వస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. బహిరంగ సభకు కలకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ నుండి సుమారు 1000 మంది 20 బస్సులలో తరలి వెళ్లిన మహిళలకు జెండా ఊపి ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్ ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జగన్. మానయ్య. మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు. కృష్ణ నాయక్. ధోని. మహేష్. రఫీ .తదితరులుపాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 గా రజాక్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 10 :**




ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 గా సయ్యద్ రజాక్ బుదవారం బాధ్యతలను స్వీకరించారు , కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పనిచేసిన రజాక్ పదోన్నతి పై ఎల్లారెడ్డిపేట ఎస్సై 2 గా బదిలీ పై వచ్చారు

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం: మల్కాజిగిరి కాంగ్రెస్ నేతలు





**మల్కాజిగిరి, 10 జూన్ (జనసముద్రం న్యూస్):**
మల్కాజిగిరిలోని శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏలు) సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సమీర్ కౌశల్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం నుంచి వచ్చే సూచనలు, మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.
పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్న నాయకులు, సమన్వయంతో పనిచేస్తే భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, మల్కాజిగిరి ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్ యాదవ్, బి.కే. శ్రీనివాస్, గుండా నిరంజన్, జి.ఎన్.వి. సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం పునరుద్ధరణ పనులు జరుగుతున్న సమయంలో మతపర పోస్టుల ఎంపిక ఇప్పుడు అవసరమా.

**జన సముద్రం న్యూస్ జూన్ 10 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రోత్సాహంతో సుమారు 500 కోట్ల రూపాయలకు పైగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించబడి, అభివృద్ధి పనులు వేగంగా జరిపించాల్సిన ప్రస్తుత సమయంలో నూతన పోస్టుల నియామకానికి తొందరగా పడాల్సిన పనిలేదని స్థానికులు, భక్తులు అభిప్రాయపడుతున్నారు.
రామాలయం అభివృద్ధి పనులలో భాగంగా గర్భగుడి చుట్టూ ఉన్న చిన్న చిన్న దేవాలయములను, లక్ష్మీ తయారు ఆలయాన్ని కూడా తొలగించి, అచ్చటి విగ్రహాలను తగు ప్రదేశాలలో భద్రపరచడం జరిగింది. దేవాలయ పునరుద్ధరణతో మత పరమైన సిబ్బంది ప్రస్తుతం అవసరం లేదని ప్రజల భావన, గత నాలుగు సంవత్సరాలుగా అత్యంత ప్రాధాన్యమైన వశిష్ట సమానమైన ఆస్థాన (ప్రధాన పురోహితుని)పండితుని ఎంపిక మాత్రం కావలసి ఉన్నది. అత్యావసరమైన ప్రధాన పండితుని నియామకం జరిపి ఇతర పోస్టులను దేవాలయ పునరుద్ధరణ పూర్తయిన పిదప ఎంపిక చేసుకుంటే ఉభయకుశలోపరంగా ఉంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. కావున జూన్ 13నహైదరాబాదులో నిర్వహించే పరీక్షలను వాయిదా వేయాలని భక్తులు కోరుతున్నారు.

# ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా 'తెలంగాణ-ఘనా' మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఘనా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24 అవర్ ఎకానమీ అండ్ యాక్సలరేటెడ్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం, ఫార్మా హబ్ ఏర్పాటు తదితర అంశాలను ఆగస్టస్ ఒబువాడుం టానో వివరించారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఆనతికాలంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీ'లను ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్ మ్యానుఫ్యాక్చరింగ్, రీసెర్చ్, వ్యాక్సీన్ల తయారీ, గ్లోబల్ సప్లై చైన్ నిర్వహణ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకున్న అంతర్జాతీయ నైపుణ్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఘనా ప్రతినిధులకు చెప్పారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనలో తెలంగాణ ఒక నమ్మకైన భాగస్వామిగా ఉంటుందని భరోసానిచ్చారు.

# ఎన్డీయే ప్రభుత్వానికి 12 ఏళ్లు.. దిల్లీలో కీలక భేటీ.. హాజరైన చంద్రబాబు, పవన్

దిల్లీ: దేశ రాజధానిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక సమావేశం జరుగుతోంది. ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీకి భాజపా, మిత్రపక్షాల ముఖ్య నేతలు హాజరయ్యారు. కేంద్రమంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు ఇతర రాష్ట్రాల సీఎంలు భేటీలో పాల్గొన్నారు. ప్రధానిగా ఎక్కువకాలం కొనసాగిన మోదీకి అభినందనలు తెలుపనున్నారు. మోదీకి అభినందనలపై ప్రత్యేక తీర్మానాన్ని ఏపీ సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టనున్నారు. దీనికి నాగాలాండ్ సీఎం నెఫీ రియో మద్దతు తెలుపుతారు. అనంతరం ఎన్డీయే నేతలను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడనున్నారు.

# గంగమ్మ బోనాలు ఎత్తుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జూన్10)**





జగిత్యాల పట్టణంలోని వాణీనగర్‌లో నిర్వహించిన శ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గంగమ్మ తల్లికి బోనాలు ఎత్తుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. గంగమ్మ తల్లి నామస్మరణలతో వాణీనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది...

# గౌరవేల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ వేగవంతం చేయాలి.

-- భూ కేటాయింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
--ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
---సమీక్షా సమావేశంలో ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**జనసముద్రం న్యూస్ కోహెడ జూన్ 10 : (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, రెవెన్యూ అంశాలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై అధికారులతో నిర్వహించిన పలు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పాల్గొని సమీక్షించారు.
హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి, రెవెన్యూ అంశాలు, భూసేకరణ పురోగతి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సంఖ్య పెంపుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల, డివిజనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ పరిధిలోని మూడు జిల్లాల్లో భూసేకరణకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.
నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన భూ కేటాయింపుల పురోగతిపై అధికారులను ఆరా తీసిన మంత్రి, టీటీడీ దేవస్థానం, ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్, మహిళా బజార్ ఏర్పాటు కోసం అవసరమైన భూముల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే చౌటపల్లి పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
అనంతరం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సంఖ్య పెంపుపై నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంఈఓలు, మూడు జిల్లాల డీఈఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రతి గ్రామంలో విస్తృతంగా బడిబాట కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.
పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పెయింటింగ్ పనులు, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత మేర పెంచాలనే లక్ష్యాలను నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించాలని సూచించారు.
విద్యార్థులు పాఠశాలలకు ఆకర్షితులయ్యే విధంగా పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో లు, డీఈవో లు,ఎమ్మార్వో లు , ఎంఈవో లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అత్యధిక కాలం ప్రధానిగా మోడీ రికార్డు

మొదటిపేజీ తరువాయి
ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం భారత ప్రధానిగా కొనసాగిన వారి జాబితాలో ఇందిరాగాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు పదవిలో ఉన్నారు.

# ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

మొదటిపేజీ తరువాయి
ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్నందుకు ఏపీ ప్రజల తరఫున ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. స్వర్ణాంధ్రను నిర్మించడానికి వికసిత్ భారత్ సాకారం కోసం కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. ప్రధానిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూను అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా, సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన మోదీ సమర్థ నాయకత్వానికి జేజేలు' అంటూ ఎక్స్‌లో లోకేశ్ కొనియాడారు.

### స్టీల్‌ప్లాంట్ అనే పదం పలికేందుకు కూడా

# జగన్‌కు అర్హత లేదు

మొదటిపేజీ తరువాయి
విశాఖపట్నం(వన్‌టౌన్): స్టీల్‌ప్లాంట్ అనే పదం పలికేందుకు కూడా జగన్‌కు అర్హత లేదని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో గాయపడిన కార్మికులను వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ ఆస్పత్రికి వచ్చినా ఆయన పార్టీ కార్యకర్తలు ఏవేవో నినాదాలు చేశారని విమర్శించారు.
"సీఎం హోదాలో జగన్ ఎప్పుడైనా స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లారా? అక్కడి కార్మికుల సమస్యల గురించి మాట్లాడారా? మృతుల కుటుంబాలకు స్టీల్‌ప్లాంట్, కేంద్రం, రాష్ట్రం పరిహారం ఇచ్చాయి. మృతుల కుటుంబాలకు రూ.కోటి కంటే ఎక్కువ పరిహారం అందుతుంది. చనిపోయిన ఒప్పంద కార్మికుల కుటుంబానికి కూడా పరిహారం, ఉద్యోగం ఇస్తున్నాం. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయంగా విమర్శలు సరికాదు"అని మంత్రి అనిత అన్నారు.

# ఉత్తర--దక్షిణ భావన దేశానికి ప్రమాదకరమన్న పవన్.

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. దిల్లీలో ఓ పాడ్‌కాస్ట్‌లో పవన్ మాట్లాడుతూ.. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు.
"విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.
తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా"అని పవన్ తెలిపారు.

**కేంద్రానికి పవన్ కృతజ్ఞతలు**
వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మొగల్తూరు తహసీల్దార్ గా అహ్మద్ ఫరూక్ నియమకం.

**మొగల్తూరు జూన్ 10 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



మొగల్తూరు మండలం తాసిల్దార్ గా నిన్నటివరకు సేవాలాందించిన కే రాజు కిషోర్ బదిలీపై పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బుధవారం వెళ్లారు. ఆయన స్థానంలో ఆకివీడు మండల ఇన్చార్జి తాసిల్దార్ గా ఉన్న ఫరూక్ ను అధికారులు ఆదేశాల మేరకు మొగల్తూరు మండలం తాసిల్దార్ గా నియమించారు. మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ 18 నెలల పాటు మొగల్తూరు మండలంలో పనిచేసే అటు ప్రజాప్రతినిధులను ఇటు మండల ప్రజలను సమన్వయపరుస్తూ మొగల్తూరు మండలానికి విశిష్టమైన సేవలు అందించి అపారమైన అభిమానాన్ని పొందారు. రాజ్ కిషోర్ బదిలీపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లడంతో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు వీఆర్ఏలు మండల స్థాయి అధికారులు రాజ్ కిషోర్ కు బదిలీ శుభాకాంక్షలు తెలిపారు.

# పెరుగుతున్న రహదారి ప్రమాదాలు...

# గాలిలో కలుస్తున్న వేలాదిమంది ప్రాణాలు

- ఘనంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సు
- ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం
- వాహనదారులకు హెల్మెట్లు, మెడికల్ కిట్ల పంపిణీ:
- తెలంగాణ రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ శిఖా గోయల్

**జనసముద్రం న్యూస్, కోహెడ జూన్ 10: ( కోహెడ ప్రసాదరావు)**

సమాజంలో నేరాలలో కంటే అధికంగా భద్రతా ప్రమాణాలు పాటించకుండా రహదారి ప్రమాదాల్లో వేలాది మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని డిజిపి శిఖా గోయల్ ఆవేదన వ్యక్తం చేశారు

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సదస్సుకు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ శిఖా గోయల్, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఐపీఎస్ అధికారి రష్మి పెరుమాళ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో రహదారి భద్రతపై అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం 'కనువిప్పు' బృందం ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా ప్రమాణాలు, ఉల్లంఘనలపై ఆలపించిన చైతన్య గీతాలు సదస్యులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డీజీపీ శిఖా గోయల్ ఐపిఎస్ ప్రారంభించారు.

రాష్ట్రంలో ఏటా 8,000 మంది కేవలంరోడ్డు ప్రమాదాల్లో మరణించడం ఆందోళనకరమని





ముఖ్య అతిథి, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ శిఖాగోయ్ ఆందోళన వ్యక్తం చేశారు.సమాజంలో జరుగుతున్న నేరాల కంటే రహదారి ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలో ఏడాదికి వివిధ నేరాల వల్ల 800 మంది మృత్యువాత పడుతుండగా,దాదాపు 8 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ఇందులో అత్యధిక ప్రమాదాలు గ్రామీణ ప్రాంతాల రోడ్లపైనే జరుగుతున్నాయని తెలిపారు. అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని 'సురక్షితంగా ప్రయాణం చేసి సురక్షితంగా గమ్యం చేరాలనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని."సదస్సులో డీజీపీ నేరుగా సారుప్యులతో, ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. హెల్మెట్ ధరించడమే కాకుండా దాని స్ట్రాప్ ను ఖచ్చితంగా లాక్ చేసుకోవాలని వివరించారు. ప్రజలు అడిగిన పలు ట్రాఫిక్ ఉల్లంఘనల ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు డీజీపీ చేతుల మీదుగా ఉచిత కంటి అద్దాలు, మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను అందజేశారు. సదస్సులో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 'అరైవ్ అలైవ్' (రహదారి భద్రత) ఒక వారం రోజులు ముఖ్యమైన అంశంగా జరిగినట్లు తెలిపారు. "గ్రామ సభల్లో కూడా ప్రత్యేకంగా భద్రతా కమిటీలను ఏర్పాటు చేశామని వివరించా రు.

రహదారిపై ఎక్కడైనా ప్రమాదం జరిగితే, ఫోన్లలో వీడియోలు తీస్తూ కాలయాపన చేయకుండా.. వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించాలి. బాధితులకు మానవత్వంతో సహాయం చేస్తూ, అవసరమైతే సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడే బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని కోరారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇళ్లకు చేరాలనేదే మా సంకల్పం." అని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజల భద్రతే అనేది అందరి ఉమ్మడి బాధ్యత అదిసిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో సామాజిక అవగాహన కల్పించడం పోలీసుల బాధ్యత అని అన్నారు. ఇటీవల మిట్టపల్లి వద్ద రోడ్డు పక్కన ఆపి ఉంచిన లారీని కారు ఢీకొట్టిన ప్రమాదాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. ప్రజల భద్రత అనేది అందరి ఉమ్మడి బాధ్యత. రోడ్డుపై ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోతే తక్షణమే ఎలా ప్రాథమిక చికిత్స ( సి పి ఆర్) చేయాలో ఈ సదస్సులో ప్రాక్టికల్‌గా చూపించామని, దీని ద్వారా ప్రజలు అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడవచ్చని సీపీ సూచించారు. ప్రజల ప్రాణాలు ఎంతో విలువైనవని, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి సిద్దిపేట జిల్లాను ప్రమాద రహిత, చలాన్ రహిత జిల్లాగా మార్చాలని సిపి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

- దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు
- ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో దేవాదాయ శాఖ చాంబర్ ఏర్పాటుకు చర్యలు



**ఎల్కతుర్తి, జూన్ 10(జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల్లో ఖాళీగా ఉన్న పాచిక, పరిచారక, అర్చక పోస్టులను వేద పండితుల ద్వారా పరీక్షలు నిర్వహించి భర్తీ చేస్తున్నందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ఎం. హనుమంతరావు ఐఏఎస్‌కు తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బుధవారం హైదరాబాద్ బొగ్గులకుంట తిలక్ రోడ్డులోని దేవాదాయ శాఖ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి అర్చకులు, దేవాలయ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగులు, అర్చకుల పిల్లలకు కారుణ్య నియామకాలు కల్పించడంతో పాటు వారిని గ్రాంట్ ఇన్ ఎయిడ్ (జీఐఏ) పరిధిలో చేర్చాలని కోరారు.ఈ అంశంపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ ద్వారా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కలకు ప్రతిపాదనలు పంపినట్లు కమిషనర్ వెల్లడించారు.అర్చకులకు పదోన్నతులు లేక రెండేళ్లు గడిచిందని జేఏసీ ప్రతినిధులు ప్రస్తావించగా, జీవో 888 ప్రకారం ఒక వారం రోజుల్లో మంత్రి ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసి అర్చకుల అభిప్రాయాలు తెలుసుకొని నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అర్హులైన సిబ్బందికి ఫస్ట్ గ్రేడ్, సెకండ్ గ్రేడ్, థర్డ్ గ్రేడ్ ఈవోలు, అసిస్టెంట్ కమిషనర్లుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే దేవాదాయ శాఖ కార్యాలయాలు, దేవాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం భర్తీ చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో పరిపాలనా సౌలభ్యం కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖకు ప్రత్యేక చాంబర్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించి, అనంతరం అన్ని జిల్లాల కలెక్టర్లకు సమాచారం అందిస్తామని తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో విస్తరించని దేవాదాయ శాఖ కార్యాలయాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, రాష్ట్ర కన్వీనర్ పరాశరం రవీంద్రచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రం చంద్రశేఖర్ శర్మ, వరంగల్ జిల్లా కన్వీనర్ పాతర్లపాటి నరేష్ శర్మ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కాందూరి కృష్ణమాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రిప్పుంజయ్ శర్మ, రిటైర్డ్ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గంగు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వీరనారాయపురంలో భద్రతకు సీసీ కెమెరాల కవచం





- సొంత ఖర్చులతో భద్రతా చర్యలు:సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు

**ఎల్కతుర్తి, జూన్ 10 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయపురంగ్రామంలో దొంగతనాలను నివారించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం గ్రామస్తుల ప్రశంసలను అందుకుంటోంది.గ్రామంలోని ప్రధాన రద్దీ ప్రాంతమైన బస్టాండ్ కూడలి వద్ద ఒక సీసీ కెమెరాను, ప్రజలు నిత్యం ఉపయోగించే వాటర్ ప్లాంట్ వద్ద మరో సీసీ కెమెరాను ఏర్పాటు చేయించారు. ఈ ప్రాంతాలు గ్రామంలో కీలకమైన కేంద్రాలుగా ఉండటంతో ఇక్కడ జరిగే రాకపోకలు, వాహనాల సంచారం, అనుమానాస్పద కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఇటీవలి కాలంలో పలు గ్రామాల్లో దొంగతనాలు, రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. కెమెరాల ద్వారా నమోదయ్యే దృశ్యాలు అవసరమైతే పోలీసులకు అందుబాటులో ఉంచి నేరాల విచారణకు సహకరించవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లూరి శ్రీధర్‌రావు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆస్తులు, ప్రాణాల రక్షణకు స్థానిక సంస్థలతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గ్రామ భద్రతను మెరుగుపరచడం కాలానుగుణ అవసరమని చెప్పారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు కూడా అనుమానాస్పద కదలికలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.సర్పంచ్ సొంత నిధులతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు, యువకులు, వ్యాపారవేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.భవిష్యత్తులో గ్రామంలోని మరిన్ని ముఖ్య కూడళ్లు, పాఠశాలలు, దేవాలయాలు మరియు ప్రజా ప్రదేశాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామంలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా సర్పంచ్ తీసుకున్న ఈ చర్య ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు నేరాల నియంత్రణకు దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## మహిళ సాధికారతలో తెలంగాణ ప్రభుత్వమే ముందంజ

- మంత్రి పొన్నం ప్రభాకర్

**జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 10: (కోహెడ ప్రసాదరావు)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులతో కలిసి బుధవారం రోజున మహిళా సమైక్య సంఘాలకు నూతనంగా కొనుగోలు చేసిన ఆర్టీసీ బస్సులను అందజేసే కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు,

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టీ జి ఎస్ ఆర్ టి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు.

ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల



యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు.

ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు.

అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు.మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో మెదక్ జిల్లాకు 20, సిద్దిపేట జిల్లాకు 23, సంగారెడ్డి జిల్లాకు 25 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు.మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ముఖ్యమంత్రి స్వయంగా సందర్శించాలి.....!





- ప్రభుత్వ వైద్యనిర్లక్ష్యంపై ఆగస్టులో హైదరాబాదులో భారీ బహిరంగ సభ.
- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ..

**జనసముద్రం న్యూస్ జూన్ 10 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి ఇక్కడ అందుతున్న వైద్యాన్ని పరిశీలించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం రాష్ట్ర జిల్లా పట్టణ బృందం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని సందర్శిం చిన సందర్భంగా పలువురు రోగులతో మాట్లాడిన జాన్ వెస్లీ వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఏరియా హాస్పిటల్ ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడిన జాన్ వెస్లీ ఏజెన్సీ వైద్యంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న భద్రాచలం ఆసుపత్రికి ప్రతిరోజు 400 నుండి 600 వరకు రోగులు వస్తున్నారు అని అన్నారు. ఆ స్థాయిలో రోగు లొస్తున్న ఆసుపత్రికి కేవలం 19 మంది వైద్యులే ఉండటం శోచనీయమని అన్నారు. 55 మంది ఉండాల్సిన నర్సింగ్ సిబ్బందికి కేవలం 15 మంది మాత్రమే ఉన్నారని అన్నారు. సగానికి పైగా ఖాళీలు ఉంటే వాటిని పూరించాల్సిన పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది లేక పేదవాడికి ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షాల మిగిలిపోతుందని జాన్ వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో పారిశుధ్య పనులు నిర్వహించే శానిటేషన్ కార్మికులకు సైతం చాలీచాలని వేతనాలు సకాలంలో అందటం లేదని అన్నారు. కనీస వేతనం కూడా కార్మికులకు అందడం లేదని పేర్కొన్నారు. ఆ ఇచ్చేవేతనం కూడా మూడు నాలుగు నెలలకు ఒకసారి విడుదల చేయటం కార్మికుల పొట్ట కొట్టడమేనని జాన్ వెస్లీ ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రాంత ప్రజలకు వ్యాపించే సీజనల్ వ్యాధులకు కావలసిన అన్ని రకాల మందులు కూడా అందుబాటులో లేవని అన్నారు. జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సందర్శించిన పాపాన్ని పోలేదని జాన్ వెస్లీ విమర్శించారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యం పై అధ్యయనం చేస్తున్నామని ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఆగస్టు మాసంలో హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సిబ్బంది కొరతపై త్వరలోనే సిపిఐ ఎం బృందం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళుతుందని తెలిపారు.

ఈకార్యక్రమంలో సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డి సీతాలక్ష్మి సంతోష్ వార్డు నెంబర్ ఇరుప అనసూర్య పట్టణ నాయకులు నాదెల లీలావతి కొలగాని రమేష్ దొనకొండ రాఘవయ్య కనక శ్రీ చట్ట శ్రీనివాసరావు కోరాడ శ్రీను సంద్ర ఉపేంద్ర కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్ పి ఐ అధ్యక్షులు గా మూడోసారి అసరి ఎల్లయ్య ఏకగ్రీవం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్ 10**



ఈరోజు ఏమ్ పి ఐ ధర్మారం మండలం కోనరావుపేట రాజన్న సిరిసిల్లలో జరిగిన సర్వసభ్య సమావేశములో ఏమ్ పి ఐ అధ్యక్షులుగా 3 వ సారి శ్రీ అసరి ఎల్లయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యవర్గ సభ్యులుగా తాళ్లపెల్లి చిన్న పాపయ్య, దుంద్రపెల్లి బక్కయ్య పొట్లపెల్లి సత్యనారాయణ రావు పొట్ల బాలయ్య మూడేక మల్లయ్య పొట్లపెల్లి గౌతమ్ రావు మల్లవేణి శ్రీనివాస్ అసరి వెంకటేశం పొట్లపెల్లి మహేందర్ డైరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి నక్క పర్శరాములు రామిడి మహేష్ పాడి రైతులు అందరూ పాలుగోన్నారు ఈరోజు పాడి రైతు భరోసా స్కీమ్ ధ్వార 7 గురు పాల ఉత్పత్తి దారుల కుటుంబ పిల్లాలకు ఉపకార వేతనాలు అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది.

## బదిలీపై వెళ్తున్న కేడీసీసీ ఉద్యోగులను సన్మానించిన ప్యాక్స్ చైర్మెన్ వేములవాడ పాలకవర్గం

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్ 10**



వేములవాడ పట్టణానికి చెందిన కరీంనగర్ డిసిసిబి బ్యాంక్ ఉద్యోగులు బదిలీపై వెళ్తుండగా వారిని బుధవారం ప్యాక్స్ చైర్మెన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఘనంగా శాలువతో సత్కరించి సన్మానించారు వృత్తిలో బదిలీలు తప్పనిసరిగా ఉంటాయని ఉద్యోగం చేసినచోట ఎంతో బాధ్యత రాహిత్యంతో ఉండి తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి బదిలీపై వెళ్తున్న వారిని సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు బదిలీపై వెళ్తున్న బ్యాంకు స్టాఫ్ అరుణ్ కుమార్ ఝాన్సీ శ్రీకాంత్ లకు ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు రాజయ్య సంజీవరెడ్డి కొండ శేఖర్ అమృత సీఈఓ లక్ష్మణ్ మాజీ డైరెక్టర్లు గుడిసె సదానందం రాచర్ల మహేందర్ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ విజయ్ పవన్ ఉద్యోగులు సతీష్ శ్వేత లావణ్య అంజలి విమల మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మోదీ 4399 రోజుల చారిత్రాత్మక పాలనకు గుర్తుగా భద్రాచలంలో ప్రత్యేక పూజలు

**జన సముద్రం న్యూస్ జూన్10 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు వరుసగా 4399 రోజులపాటు దేశానికి నాయకత్వం వహిస్తూ భారత రాజకీయ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం నిరంతరాయంగా సేవలందించిన ఎన్నికైన ప్రధానమంత్రిగా చారిత్రాత్మక మైలురాయిని అధిగమించిన సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠ మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ నాయకులు స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం హోటల్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతర భారత రాజకీయ చరిత్రలో నరేంద్ర మోదీ గారి పాలన ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి పైగా ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, 4 కోట్లకు పైగా పక్కా ఇళ్ల నిర్మాణం, 15 కోట్లకు పైగా ఇంటింటికీ



తాగునీటి కనెక్షన్లు, 10 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, 55 కోట్లకు పైగా జనధన్ బ్యాంకు ఖాతాలు, 11 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం, 14 కోట్లకు పైగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, 11 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు సామాన్య ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు. అలాగే, భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం, డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం, జీ-20 అధ్యక్షతను విజయవంతంగా నిర్వహించడం, చంద్రయాన్-3 విజయంతో చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా నిలవడం, రికార్డు స్థాయిలో జాతీయ రహదారులు, రైల్వేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించడం మోదీ నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనాలని పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం, గిరిజన మహిళ శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని రాష్ట్రపతిగా ఎన్నుకోవడం, గిరిజన సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం



కల్పించడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు మోదీ నాయకత్వంలో అమలయ్యాయని తెలిపారు. ప్రపంచ దేశాల మధ్య భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచుతూ, 2047 నాటికి "వికసిత భారత్" లక్ష్య సాధన దిశగా మోదీ గారు కృషి చేస్తున్నారని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరింత కాలం దేశానికి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్, బీజేపీ సీనియర్ నాయకులు కురిచేటి రామచంద్రమూర్తి, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, జిల్లా సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, బోడ సత్యనారాయణ, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, పీసీ కేశవ్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి వెంకట సుబ్బయ్య, జీవా తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు





**•బీజేపీలో చేరిన పలువురు మహిళలు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 10**

మాతృభూమి సేవలో నిత్యం అంకితభావంతో పనిచేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, నిరంతర శక్తి ప్రసాదించాలని కోరుతూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆనంద్‌బాగ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ జవహర్‌లాల్ నెహ్రూ 4,398 రోజుల పదవీకాల రికార్డును అధిగమించి, భారతదేశంలో అత్యధిక కాలం సేవలందిస్తున్న ప్రధానమంత్రిగా అరుదైన ఘనత సాధించారని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కొనసాగుతున్న 12 ఏళ్ల ప్రజాసేవా ప్రయాణం భారతదేశ అభివృద్ధికి, 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షల సాధనకు, ప్రపంచ వేదికపై భారత గౌరవాన్ని మరింత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రధాని మోదీ సుదీర్ఘ ప్రజాసేవ మరింత విజయవంతంగా కొనసాగాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించారు.

అనంతరం మోదీ నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవ పట్ల ఆకర్షితులై వినాయక్ నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీదేవి, భారతి, మాధవి, పద్మ భారతీయ జనతా పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

తదనంతరం ఎన్. రాంచందర్ రావును మల్కాజిగిరి బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, వినాయక్ నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, ఆర్కే శ్రీనివాస్, గోపు రమణ రెడ్డి, భాను ప్రకాష్, ప్రసన్న,

# ఆరోగ్యంగా ఉంటూ ఊబకాయం ఙ బరువు తగ్గించుకోవడానికి ఈ కింది సూత్రాలను పాటించండి.

**జనసముద్రం న్యూస్ జూన్ 10 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ఆరోగ్యంగా బరువు తగ్గాలి అన్నా బరువు పెరగాలి అన్నా కండ శాతాన్ని పెంచుకోవా లి అన్నా పిల్లలకు పౌష్టికాహారం పెద్దవారి కూడా పౌష్టికాహారం అలాగే మన స్కిన్ బాగుండాలి అన్నా న్యూట్రిషన్ కావాలి అలాగే మా దగ్గర రోజు జుంబా వర్కౌట్ ఉంటాయి అలాగే మన శరీరానికి రోజు పౌష్టిక ఆహారం ఇవ్వాలి దీనివలన రోజు మనకి కావలసిన విటమిన్స్ మినరల్స్ అందుతాయి దీనివలన మనము రోజు ఆరోగ్యంగా ఉండవచ్చు జీవితాంతం ఆస్పటల్ కి వెళ్లకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు మనము ఎప్పుడైతే బాడీకి పౌష్టిక ఆహారం ఇవ్వడం వలన ఆరోగ్యంగా బరువు తగ్గ వచ్చు బరువు పెరగవచ్చు ఆరోగ్యమైన స్కిన్ ని మెయింటైన్ చేయవచ్చు. ఈ విధంగా ఆరోగ్య సూత్రాలు పాటించి ఊబకాయం నుండి సన్నగా మారిన వారిని పై ఫోటోలో ఉన్న వారిని పరిశీలించండి.




పూర్తి వివరాలకు ఈ సెల్ నెంబర్ వారితో సంప్రదించగలరు. 9441840804

ఆరోగ్యమే మహాభాగ్యము

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు,

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 10, 2026:**

జర్మన్ భాష శిక్షణ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలు పెంపొందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం టాస్క్ ఆధ్వర్యంలో జిల్లాలోని మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, టాస్క్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, టామ్ కామ్ మేనేజర్ నాగభారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో లక్షలాది ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయని, తెలంగాణ యువత అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ ద్వారా జర్మన్ భాషా శిక్షణ అందిస్తుందని తెలిపారు. ఉద్యోగం ఎక్కడ లభిస్తే అక్కడికి వెళ్లి పని చేసే దృక్పథం యువతలో ఉండాలని



తెలిపారు. తాను పారిశ్రామికవేత్తగా పని చేసిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ మార్కెట్ ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడం వల్ల వేలాది మందికి ఉపాధి కల్పించగలిగామని తెలిపారు. స్థానికతకే పరిమితం కాకుండా అవకాశాలను వెతుక్కుంటూ ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జర్మనీలో నెలకు 2 లక్షల 50 వేల రూపాయలు, ఆపైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురి కాకుండా ప్రభుత్వ సంస్థ అయిన టాస్క్ ద్వారా శిక్షణ పొంది విదేశీ ఉద్యోగాలను పొందాలని, ఇప్పటికే ఈ కార్యక్రమానికి 112 మంది యువత నమోదు చేసుకున్నారని, వారందరికీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయల



స్టైఫండ్ అందిస్తోందని, అదే విధంగా జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న అభ్యర్థులలో 80 శాతం హాజరు నమోదు చేసుకున్న వారికి కాకా వెంకటస్వామి ట్రస్ట్ తరపున అదనంగా నెలకు 1 వేయి రూపాయల స్టైఫండ్ అందిస్తామని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. మందమర్రిలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి వారం తాను స్వయంగా శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభ్యర్థులతో కలిసి జర్మన్ భాషను నేర్చుకుంటానని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. అంతకుముందు క్లబ్ ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం జర్మన్ భాషా శిక్షణలో బీటూ సర్టిఫికేషన్ పూర్తి చేసిన మరియన్ పాసల్, హుబా ఫాతిమా లకు ఆఫర్ లెటర్లు అందజేశారు.

కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అమనగల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**•మున్సిపాల్ చైర్మన్ పత్యనాయక్.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్ మున్సిపాలిటీ 8 వ వార్డులలో వార్డు సభలో పాల్గొన్న పత్య నాయక్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో ఆమనగల్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్. పత్య నాయక్ చెప్పడం జరిగింది. అదేవిధంగా మున్సిపాలిటీలో వివిధ సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకున్న పత్య నాయక్ వెంటనే మున్సిపల్ బాడీ సూచనలతో తీరుస్తామని చెప్పడం జరిగింది . ఆమనగల్లో మంచినీటి సమస్య లేకుండా. సీసీ రోడ్డు సమస్య కరెంటు. సమస్య వీధిలైట్ల సమస్య. అండర్ గ్రౌండ్ సమస్య తీర్చి



రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దానని పత్య నాయక్ చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్ ఏనుమల రమేష్ , మజీ కౌన్సిలర్ రాధ వెంకటయ్య, మున్సిపాలిటీ సిబ్బంది. మరియు. మెడికల్ ఆఫీసర్ ఆయాలు., అంగన్వాడి. ఆశాలు వర్కర్లు. తదితరులు పాల్గోన్నారు.

# ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 11**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామారం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులు మరియు ఎలక్ట్రికల్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన



రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పిఎసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో


భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని. ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ గారు చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.


అదేవిధంగా శేరిలింగంపల్లి

నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ గోవర్ధన్, ఏ ఈ సాయి యుగంధర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, జలమండలి డీ జీ ఎం శ్రీనివాస్ రాజు, ఎలక్ట్రికల్ డి ఈ శ్యామ్ నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత విద్యార్థి కుటుంబానికి డా.రఘు 10 వేల ఆర్థిక సాయం





**జన సముద్రం న్యూస్ కోరుట్ల నియోజకవర్గం జూన్ 10**

అయిలాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి రాహుల్ మరణం బాధాకరమని డాక్టర్ రఘు అన్నారు. బాధిత కుటుంబానికి అయన సానుభూతి తెలిపారు. రాహుల్ మరణంతో దుఖంలో మునిగిపోయిన కుటుంబానికి అండగా నిలిచారు.

రాహుల్ తల్లిదండ్రులను పరామర్శించి,

బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే రాహుల్ సోదరి చదువుకోసం అన్ని విధాలా అండగా ఉంటానని కూడా భరోసా ఇచ్చారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ డెలిగేడ్ కల్వకుంట్ల సుజిత్ రావు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 10**

మొహమ్మద్ అఫ్రోజ్ మెట్ పల్లి పట్టణం లో సాజిద్ వాజిద్ ల తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం రోజు బీడీ కాలనీ లోని వారి నివాసంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారు పరామర్శించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు...

వారి వెంట కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ నల్లూరి సాగర్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సి సి కెమెరాల ద్వారా ప్రమాదాలు, నేరాల నియంత్రణ,

- భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ప్రారంభం,
- గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతాం: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,
- ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 10, 2026:**

సి సి కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రమాదాలు, నేరాలను నియంత్రించవచ్చని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జైపూర్ ఎ. సి. పి, ఆరే వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ఒక సి సి కెమెరా 100 పోలీసులతో సమానంగా విషయాలను గ్రహిస్తుందని, ప్రతి అంశాన్ని భద్రపరుస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో, నేరాల నియంత్రణలో సి సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రక్షణ సూత్రాలు పాటించాలని తెలిపారు. భీమారంలో మాత్రమే కాకుండా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి సి కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని,






మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని యువత భవిష్యత్తును కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భీమారం గ్రామపంచాయతీ గ్రామసభ కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, భీమారం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మహిళా సమాఖ్య సభ్యులకు మండలానికి ఒకటి చొప్పున ఆర్ టి సి బస్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార అభివృద్ధి కొరకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, మొదటి విడతలో చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు కేటాయించడం జరిగిందని, 2వ విడతలో 2వేల ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పెన్షన్లు అందించేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వివిధ వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చెన్నూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో త్వరలో స్టేడియం, నర్సింగ్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలీసు శాఖ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై కార్యక్రమానికి హాజరైన ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు వాహనాల నడపకూడదని తెలిపారు. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం, మహిళా సంఘాలకు ఆర్ టి సి బస్సులు అందించడంతో పాటు రైతుల సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం భీమారం మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.

# కొత్తగూడ గంగారం మండలాల్లో ముగిసిన జనగణన ప్రక్రియ

- డిజిటల్ సెన్సెస్ 2026 లో ఉపాధ్యాయుల పాత్ర ఆమోఘం

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ సురేష్ మెంతినీ గంగారం కొత్తగూడ జూన్ 10**

దేశవ్యాప్తంగా సెన్సెస్ 2026 జనగణన ప్రక్రియ ఎట్టకేలకు జూన్ 9 తో ముగిసింది దేశంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రాలలో జిల్లా కేంద్రాలలో మండల కేంద్రలలో ప్రతిష్టాత్మకంగా జనగణన ప్రారంభించింది మే 10 నుండి జూన్ 9 వరకు జనగణన కొనసాగింది. ఆఖరి రోజు కావడంతో గంగారం కొత్తగూడా మండలాలలో జనగణన ఎన్నీమినేటర్లు. సూపర్వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలోని గణన గృహాలు కుటుంబాల సంఖ్యను ఉన్నతాధికారులకు సమర్పించారు. మండుడెండలలో ప్రజలు ఎవరు






బయటకు వెళ్లే పరిస్థితి లేనటువంటి అధిక ఉష్ణోగ్రతలో కూడా మొదటి దశ డిజిటల్ సెన్సెస్ 2026 నిర్వహణలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ బాధ్యతలు పట్టుదలతో నిర్వర్తించడం గమనార్హం. దాదాపు 34 ప్రశ్నలతో కూడిన డిజిటల్ సెన్సెస్ 2026 సాఫీగా కొనసాగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఈ జనగణన ప్రక్రియ తోడ్పడుతుందని భావనతో ప్రజలు కూడా అందుకు సహకరించడంతో జనగణన ప్రక్రియ సాఫీగా ముగిసింది. ఎన్నిమినేటర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులను విధులలోకి తీసుకొని బాధ్యతలను అప్పగించడంతో ప్రక్రియ సజావుగా ముగిసింది ఎన్నీమినేటర్లుగా మొల్కం వీరస్వామి వేలుబల్లి ప్రధానోపాధ్యాయులు. డి అంజయ్య. వెనక రాములు సువర్ణపాక కృష్ణ.వట్టం సాయిలు శ్రీరాములు దశరథం శ్రీనివాస్ మహేందర్ సిన్సెస్ కు సంబంధించిన ట్రైనింగ్ రెమ్యూనరేషన్ హాజరు సర్టిఫికెట్లను తక్షణమే విడుదల చేయాలని ఉన్నత స్థాయి అధికారులను కోరారు.

# టెక్స్టైల్ పార్క్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 10 :**

సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్‌లోని వివిధ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, పరిశ్రమల శాఖ, ఇరిగేషన్ శాఖ, మిషన్ భగీరథ శాఖలకు చెందిన అధికారులు,టెక్స్టైల్ పార్క్ అసోసియేషన్ బాధ్యులతో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్‌లోని ప్లాట్ల బదిలీకి సంబంధించిన ఎన్ఓసీల జారీ, టెక్స్టైల్ పార్క్‌కు నీటి సరఫరా, కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సీఈటీపీ వినియోగం, కామన్ ఫెసిలిటీ సెంటర్ సీఎఫ్సీ ఏర్పాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు






ప్లాట్ల బదిలీ, ఎన్ఓసీల జారీకి సంబంధించి అందిన అర్హత కలిగిన దరఖాస్తులను వీలైనంత త్వరగా స్టేట్ లెవల్ కమిటీ సమావేశంలో పరిశీలనకు ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెక్స్టైల్ పార్క్‌కు నీటి సరఫరా కోసం ఇరిగేషన్ మిషన్ భగీరథ అధికారులతో కలిసి టెక్స్టైల్ పార్క్‌కు నీటి లభ్యత ఉన్న ప్రత్యామ్నాయ వనరులను గుర్తించాలని సూచించారు. టెక్స్టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భవిష్యత్తులో డైయింగ్, ప్రాసెసింగ్ వంటి యూనిట్లు ఏర్పాటు అయితే సీఈటీపీ సమర్థవంతంగా వినియోగించుకునేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఫెసిలిటీ సెంటర్ పై సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.

సమావేశంలో చేనేత, జౌళి సహాయ సంచాలకులు సంతోష్ కుమార్, ఈఈ మిషన్ భగీరథ ముజాహిబ్ అన్వర్,

జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం హన్మంతు, టెక్స్టైల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు, యూనిట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

# జంగిల్ పార్క్ పక్కన అక్రమ షెడ్డు నిర్మాణం పట్టించుకోని అధికారులు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 11**

కూకట్ పల్లి పరిధిలో కూకట్పల్లి సర్కిల్:-52, కైతలపూర్ లో గల జంగిల్ పార్క్ పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్ నిర్మాణంపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా చూస్తూ ఉండిపోయారుకూకట్పల్లి సర్కిల్ జంగిల్ పార్క్ పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా జీరో పరిమిషన్ తో ప్రత్యేకంగా నివాస ప్రాంతంలో ఇలాంటి అక్రమ షెడ్ లు నిర్మించడం వల్ల నివాసం ఉంటున్నప్రాంతంలోని మౌలిక సదుపాయాలపై తీవ్ర



ప్రభావం ఉంటుందని స్థానికులు వాపోతున్నారుషెడ్ భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది...అలాగే ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోని అధికారులుఇలాంటివి జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ అంశంపై తక్షణ విచారణ జరిపి ఎటువంటి అనుమతులు లేని ఈ అక్రమ నిర్మాణాన్ని నిర్మాణ దారుడిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని స్థానికులు వేచి చూస్తున్నారూ.

# భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 10, 2026: మంచిర్యాల**



జిల్లాలోని ప్రజల నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని తాండూర్, నెన్నెల, మందమర్రి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి అధికారులతో సాదాబైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చి భూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సాదాబైనమా దరఖాస్తులను స్వీకరించి విచారణ చేపట్టడం జరుగుతుందని, ఇట్టి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పకడ్బందీగా విచారణ చేపట్టి పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంత జరిగినా పట్టించుకోని రెవెన్యూ అటవీశాఖ అధికారులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్**




జూన్ 10 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పుట్టిగూడా బాదం పెల్లి రహదారి మధ్యలో నిర్మిస్తున్న అతి పెద్ద కల్వర్టుకు బాదం పెల్లి గోదావరి నుండి సుమారుగా 1000 నుండి 1500 ఇసుక ట్రిప్పులను ట్రాక్టర్లతో ఆక్రమంగా తీసుకొచ్చి కల్వర్టు పనులు చేస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని జన్నారం మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు పేదలు ట్రాక్టర్లతో ఇసుకను తీసుకువచ్చి ఇండ్లను నిర్మించుకుందామని అంటే అటవీశాఖ అధికారులు ట్రాక్టర్లకు అడ్డం వెళ్లి వాటిని తీసుకువచ్చి అటవీశాఖ రేంజ్ లో పెడుతూ వాటిపై కేసులు చేస్తున్నారు ఇంత జరిగిన మరి కల్వర్టు వద్ద అన్ని వందల ట్రిప్పులు వచ్చి కుప్పలు కుప్పలుగా నిలువ ఉంచినా గానీ అటవీశాఖ రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని కాంట్రాక్టర్లకు అండగా ఉంటున్నారా ఏందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అంటున్నారు ఇప్పటికైనా రెవెన్యూ అటవీశాఖ సిబ్బంది వెంటనే ఆ యొక్క ఇసుక డప్పులపై రైడ్ చేసి వాటిని సీట్ చేసుకొని బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జన్నారం మండల ప్రజలు రెవెన్యూ అటవీశాఖ సిబ్బందిని కోరుతున్నారు


# సూరారం గ్రామంలో ఎలుగుబంటి కలకలం

**ముస్లిం కాలనీలో సంచారంతో ప్రజల్లో భయం**

**అటవీ శాఖ తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి**

**ఎల్కతుర్తి, జూన్ 10 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. గ్రామంలోని ముస్లిం కాలనీలో మంగళవారం రాత్రి ఎలుగుబంటి తిరుగాడడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.గ్రామస్తుల కథనం ప్రకారం, మూడు రోజుల క్రితం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన కొందరికి గ్రామ శివారులో ఎలుగుబంటి కనిపించింది. దాంతో వారు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. అయితే నాలుగు రోజుల తర్వాత మళ్లీ అదే ఎలుగుబంటి ముస్లిం కాలనీలో సంచరిస్తూ కనిపించడంతో ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది.సాయంత్రం వేళల్లో ఇళ్ల బయటకు రావడానికే భయపడుతున్నామని కాలనీ వాసులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు కూడా జంకుతున్న పరిస్థితి నెలకొంది. రాత్రి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ గుంపులుగా సంచరిస్తున్నారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్థానిక ప్రజాప్రతినిధులు, ఎల్కతుర్తి పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. గ్రామంలో సంచరిస్తున్న ఎలుగుబంటిని గుర్తించి,



ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా అటవీ ప్రాంతానికి తరలించాలని వారు కోరుతున్నారు.అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టి గ్రామస్తుల భయాందోళనలను తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఎలుగుబంటి కనిపించిన ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లవద్దని, రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# శాంతిగూడెంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

**జనసముద్రం న్యూస్ జూన్ 10: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని శాంతిగూడెం గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన గ్రామసభను గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో పూర్తి స్థాయిలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకై గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానానికి గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.తీర్మానాన్ని ఉల్లంఘించి గ్రామంలో బెల్ట్ షాప్ లు నడిపిన, నాటుసారా అమ్మిన,గూడంబా తయారీకి స్వస్తి పలకాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజలు నిర్ణయం తీసుకున్నారు.ఎవరైనా తీర్మానాన్ని,నిబంధనలను ఉల్లంఘించిన 10,000/- రూపాయల జరిమానా



విధించనున్నట్లు తీర్మానం చేశారు.ఈ మేరకు ఈనెల 15 నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం గ్రామంలో అమలు అవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్బంగా డిండి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్తుల ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనయ్య, పంచాయతీ కార్యదర్శి వేణు,ఉప సర్పంచ్ వెంకటరమణమ్మ పిచ్చయ్య,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,ఆయా శాఖల గ్రామ అధికారులు పాల్గొన్నారు.



## కలెక్షన్లలో దూసుకెళుతున్న పెద్ది
## రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణను అందుకుంటున్న ఈ చిత్రం వసూళ్ల పరంగా కూడా సత్తా చాటుతోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఆరు రోజుల్లోనే రూ.332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో క్రీడలు, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, పోరాట స్ఫూర్తి వంటి అంశాలను దర్శకుడు బుచ్చిబాబు సాన ఆకట్టుకునే విధంగా చూపించారు. ముఖ్యంగా రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'పెద్ది' చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.218.50 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయాలంటే దాదాపు రూ.220 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది. అంటే గ్రాస్ పరంగా రూ.440 కోట్ల మార్క్‌ను అందుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు రూ.332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన నేపథ్యంలో బ్రేక్ ఈవెన్ చేరుకోవడానికి మరో రూ.108 కోట్ల గ్రాస్ అవసరమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 'పెద్ది' ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

# తండ్రికి తగ్గ తనయుడిగా బాలకృష్ణ

- బాలకృష్ణ జన్మదినోత్సవం
- అభినందనలు తెలిపిన ప్రముఖులు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటసింహం నందమూరి బాలకృష్ణ నటప్రస్థానం ఒక అద్భుతం. ఆయన జన్మదినం సందర్భంగా చిత్ర ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగుతున్న బాలయ్య కెరీర్‌లో ఎన్నెన్నో అపూర్వ విజయాలు, మరెవరికీ సాధ్యంకాని రికార్డులు. వసూళ్ల పరంగానే కాదు, థియేటర్లలో అత్యధిక రోజులు ప్రదర్శించబడిన సినిమా కూడా బాలయ్య పేరుతోనే ఉంది. బాలకృష్ణ పని అయిపోయింది అని విమర్శకులు భావించిన ప్రతిసారీ మాస్ కంబ్యాక్ ఇవ్వడమే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త రికార్డులతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఐదవ కుమారుడిగా 1960 జూన్ 10న బాలకృష్ణ జన్మించారు. తండ్రి నేర్పిన అపారమైన వృత్తి నిబద్ధత, క్రమశిక్షణ, తల్లి బసవరామతారకం అందించిన ప్రేమానురాగాలు బాలయ్యను ఒక విలక్షణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాయి. ఓవైపు బడిలో పాఠాలు చదువుకుంటూనే 1974లో ఎన్టీఆర్ నటించిన తాతమ్మకల సినిమా ద్వారా వెండితెరకు పరిచయం అయ్యాడు బాలయ్య. అన్నదమ్ముల అనుబంధం, వేములవాడ భీమకవి, దానవీరశూరకర్ణ, శ్రీమద్విరాటపర్వము, శ్రీతిరుపతి వేంకటేశ్వర కళ్యాణం, రౌడీరాముడు-కొంటె కృష్ణుడు, అనురాగదేవత, సింహం నవ్వింది, శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర' వంటి చిత్రాలలో తండ్రి ఎన్టీఆర్ తో కలిసి నటించి మెప్పించాడు బాలయ్య. 1984లో సాహసమే జీవితం సినిమాతో సోలో హీరోగా మారారు. కానీ ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు. తొలిమూడు సినిమాలు ఫ్లాప్ అవడంతో బాలయ్యపై విమర్శలు వచ్చాయి. కానీ నాలుగవ సినిమాగ వచ్చిన మంగమ్మగారి మనవడు'తో బాలయ్య తన పవర్ ఏంటో చూపించాడు. ఆ సినిమా ఏకంగా 565 రోజులు ఆడి రికార్డులు క్రియేట్ చేసింది.

## ఆల్ఫా టీజర్ విడుదల
## భారీ యాక్షన్ సీన్లఓ కొత్తగా ఆలియా భట్




యశ్‌రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 7వ సినిమా 'ఆల్ఫా' టీజర్ బుధవారం విడుదలైంది. శివ్ రావల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ చిత్రంగా వస్తున్న ఈ సినిమాలో అలియా భట్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపించింది. ఈ టీజర్‌లో అలియా భట్ ఒక ట్రైన్డ్ కిల్లర్‌గా శత్రువులపై విరుచుకుపడుతూ కనిపించగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఆమెకు తండ్రిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అలియా భట్ కేవలం ఒక సాధారణ అమ్మాయిలా కాకుండా, చిన్నప్పటి నుంచే పోరాటాల మధ్య పెరిగిన ఒక ప్రమాదకరమైన హంతకురాలిగా కనిపించబోతుంది. భారీ యాక్షన్ సీన్లు, గన్‌÷ట్లు,, ÷టింగ్‌లతో ఆమె అదరగొట్టింది. ఈ టీజర్ సినిమాలోని యాక్షన్‌ను చూపించడమే కాకుండా, అలియా భట్, బాబీ డియోల్ పాత్రల మధ్య ఉండే బలమైన బంధాన్ని కూడా చూపిస్తోంది.మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్ శర్వరి కూడా నటిస్తోంది. రాబోయే రోజుల్లో ఆమె పాత్రకు సంబంధించిన వివరాలను చిత్ర బృందం ప్రకటించనుంది. బాలీవుడ్‌లో ఇద్దరు హీరోయిన్లు ముఖ్య పాత్రల్లో నటిస్తున్న అరుదైన భారీ యాక్షన్ సినిమా ఇది. యాక్షన్, సెంటిమెంట్, సస్పెన్స్, కామెడీ కలబోతగా వస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్ కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ స్పై థ్రిల్లర్ మూవీ 2026, జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## దసరాకు షిఫ్ట్ అయిన టాక్సిక్ విడుదల
## చిత్ర వర్గాల్లో బలమైన టాక్



కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' గురించి మరోసారి ఆసక్తికర వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించుకున్న యష్ నుంచి వస్తున్న తదుపరి సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో మాత్రం ఇంకా స్పష్టత రాకపోవడంతో అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యష్ సరసన రుక్మిణి వసంత్, తారా సుతారియా నటిస్తుండగా, కీలక పాత్రల్లో హుమా ఖురేషి, కియారా అద్వానీ, నయనతార కనిపించనున్నారని సమాచారం. భారీ తారాగణం, హై బ్జడెట్ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమా మొదటి నుంచే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ చిత్రం ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, మేకర్స్ సరైన సమయాన్ని ఎంపిక చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరిస్థితులు, ఇతర పెద్ద సినిమాల విడుదలలు, పాన్ ఇండియా స్థాయిలో బిజినెస్ అవకాశాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని విడుదలను వాయిదా వేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం 'టాక్సిక్' సినిమా ఈ ఏడాది అక్టోబర్ నెలకు షిఫ్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట. ముఖ్యంగా అక్టోబర్ తొలి వారం లేదా మూడో వారంలో విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు కన్నడ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు చిత్ర బృందం నుంచి రిలీజ్ డేట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందనేది తెలియాల్సి ఉంది.

## పోలీసు ఆఫీసర్‌గా సాయిపల్లవి?



'ఏక్ దిన్' చిత్రంలో ఇటీవలే ఓ ప్రేమికురాలిగా తెరపై కనిపించింది ప్రముఖ కథానాయిక సాయిపల్లవి. త్వరలో 'రామాయణ'లో సీతగా అలరించనున్న ఆమె.. ఇప్పుడు పోలీసు అధికారిణిగా నిందితుల్ని పరుగులు పెట్టించడానికి సిద్ధమవుతుందట. తమిళ హీరో ధనుష్ ప్రధాన పాత్రలో రాజ్ కుమార్ పెరియసామి ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. సాయిపల్లవి, శ్రీలీల కథానాయికలు. 'ధనుష్ 55' (వర్కింగ్ టైటిల్) పేరుతో పట్టాలెక్కిన ఈ సినిమాలో సాయిపల్లవి పోలీసు ఆఫీసర్‌గా సందడి చేయనున్నట్లు సమాచారం. ఇందులో తన పాత్ర పూర్తిగా యాక్షన్ ప్రధానంగా ఉంటుందని, గత చిత్రాలకు భిన్నంగా సాయిపల్లవి కనిపించనుందని తమిళ సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.


## డాక్టర్ రజనీ!



కథానాయకుడు రజనీకాంత్ 173వ సినిమా పట్టాలెక్కేందుకు సిద్ధమవుతోంది. దీన్ని రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్‌హాసన్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర దర్శకత్వ బాధ్యతల్ని అశ్వత్ మారిముత్తుకి అప్పగించినట్లు తెలిసింది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా వచ్చే నెల నుంచి సెట్స్‌పైకి వెళ్లే అవకాశం కనిపిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. రజనీకాంత్ ఇందులో డాక్టర్ పాత్రలో కనిపించనున్నారని సమాచారం. చెన్నైలో ఎంతో ప్రాచుర్యం పొందిన రూ.5 డాక్టర్ ప్రేరణతో ఈ పాత్రను తీర్చిదిద్దినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ పాత్రకి సంబంధించిన ఫొటోషూట్ పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా కోసం చెన్నైలోని పూనమల్లిలో ఓ భారీ సెట్‌ను నిర్మిస్తున్నారు. అది పూర్తయిన వెంటనే చిత్రీకరణకు శ్రీకారం చుట్టే అవకాశముంది. ఇక ప్రస్తుతం రజనీ నటించిన 'జైలర్ 2' నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఇది సెప్టెంబరులో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది.

# ప్రకృతి ప్రేమికుడు భారతీరాజా
# పల్లె అందాలకు చిత్రాల్లో పెద్దపీట

ప్రకృతిని ప్రేమించడం..అనుభవించడం..ఆస్వాదించడం..ఆనందించడం అందరికీ తెలుసు. కాన ఈప్రకృతి రమణీయకతను సెల్యూలాయిడ్‌పై చూపి ప్రేక్షకులను రంజిపం చేయడం కొందరికే తెలుసు. అందులో ముందుంటారు దర్శకలు భారతీరాజా. ఆయన తీసిన చిత్రలే అందుకు నిదర్శనం. భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు ఆయన పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు - ఆనందాలు, బాధలు - భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించడంలో ఆయన తరవాతే ఎవరైనా. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడుగా ఆయన చిత్రసీమలో నిలిచి పోయారు. భారతీరాజా భౌతికంగా దూరమయినా, ఆయన తీసిన మణిపూసల్లాంటి చిత్రాలు నిరంతరం మన మనసులను తడుతూనే ఉంటాయి. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెళకువలు



నేర్చుకున్నారు. అలా ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టారు.భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. 'ప్రకృతికాంత' అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటూ అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు. 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. అప్పటివరకు కేవలం స్టూడియో సెట్టింగులకే పరిమితమైన తమిళ సినిమాను నిజమైన పల్లెటూరి లొకేషన్లలోకి తీసుకెళ్లి సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. ఎలాంటి మేకప్ లేకుండా హీరోలను చూపించడం, ఎలాంటి అదనపు సొగసుల జోలికి వెళ్లకుండా సహజంగా ఉన్న అమ్మాయిలను హీరోయిన్లుగా పరిచయం చేయడంతో అప్పటి సినీ సంప్రదాయాలను తిరగరాశారు. కేవలం గ్రామీణ చిత్రాలకే పరిమితం కాకుండా, 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో ఎర్ర గులాబీలు) వంటి సైకో థ్రిల్లర్ చిత్రాలతో తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగులో ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' (1981) చిత్రం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన తీసిన 'వేదం పుదిదు' సినిమా సమాజంలో పెద్ద చర్చకు దారితీసింది. రాధిక, రాధ, రేవతి, కార్తీక్, విజయశాంతి వంటి ఎందరో నటీనటులను ఆయనే వెండితెరకు పరిచయం చేశారు.

భారతీరాజా ప్రతిభకు ఎన్నో అవార్డులు దాసోహమన్నాయి. ఆయన తన కెరీర్‌లో దాదాపు 40 చిత్రాలకు దర్శకత్వం వహించి, 'ఇయక్కునార్ ఇమయం (దర్శక శిఖరం)' అనే బిరుదును పొందారు. జాతీయ అవార్డులు: వివిధ విభాగాల్లో మొత్తంగా 6 జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఇందులో తెలుగు చిత్రం 'సీతాకోకచిలుక'కు ఉత్తమ ప్రాంతీయ చిత్ర అవార్డు కూడా ఉంది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ 2004లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. వీటితో పాటు 4 ఫిలింఫేర్ అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులు, నంది అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా నటుడిగానూ అలరించారు. 'ఆయుధ ఎళుతు', 'పాండియనాడు', 'తిరుచిత్రంబలమ్' (తిరు), గతేడాది వచ్చిన విజయ్ సేతుపతి 'మహారాజా' చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించారు. మోహన్‌లాల్ 'తుడరుమ్'లో చివరిసారి తెరపై కనిపించారు. అలాగే ఆయన నటించిన 'పులవర్' చిత్రం ఇంకా విడుదల కావాల్సిఉంది. భారతీరాజా తర్వాతితరం చిత్రనిర్మాతల కు శిక్షణ ఇవ్వడానికి 'భారతీరాజా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సినిమా'ని స్థాపించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం,జూన్ 11,2026

## ఘనంగా గోళ్ళ సురేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహణ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూన్ 10;**
కారంపూడి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గోళ్ళ సురేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కేక్ కట్ చేసి గోళ్ళ సురేష్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు గోళ్ళ సురేష్ యాదవ్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోళ్ళ సురేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, డీసీ 4 ఛైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, ఎంపీపీ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మునుగోటి సత్యం, మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా నరసరావుపేట లో నకిలీ నోట్ల కలకలం




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, జూన్ 10;**
నర్సరావుపేట పట్టణ పరిధిలోని ఓ సినిమా హాల్ లో మూడు 500 రూపాయల నోట్లను సిబ్బంది గుర్తించటం జరిగింది. దీంతో నకిలీ నోట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ సూచించింది.

## నకిలీ నోట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : నవులూరి శివారెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 10;**
పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలో నకిలీ నోట్ల కలకలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి సూచించారు. నట్టణ పరిధిలోని ఓ సినిమా హాల్ లో మూడు 500 రూపాయల నకిలీ నోట్లను సిబ్బంది గుర్తించటం జరిగిందన్నారు. ఈ నకిలీ నోట్లను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నందమూరి బాలకృష్ణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి






**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, పల్నాడు జిల్లా, జూన్ 10;**
తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిరంగా గుడి కట్టుకున్న నటసింహం, నిస్వార్ధ ప్రజా సేవకులు,హిందూపురం ఎమ్మెల్యే, ప్రజల అభిమాన నాయకులు, పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ కి అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. బాలకృష్ణ ఆయురారోగ్యాలతో,తిరుగులేని విజయాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.

## నా భర్తను అప్పగించి.... నా ఐదవతనాన్ని కాపాడండి సార్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 10:-**
తన భర్త బతికే ఉన్నా చనిపోయాడని చెప్పి పోలీసులు చెబుతున్నారని, అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని నీరుగట్టుపల్లికి చెందిన మహిళ చంద్రకళ ఇవాళ మదనపల్లెలోని ప్రెస్‌క్లబ్‌లో వాపోయింది. ‘2004లో నిమ్మనపల్లె లోని బాలినాయునిపల్లికి చెందిన దేవరాజ్‌తో బెంగుళూరులో పెళ్లయింది. పెళ్లైన 4 రోజులకే భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధించి విష ప్రయోగంతో చంపేయాలని చూశారు. పోలీసులు తన భర్త బతికే ఉన్నా చనిపోయాడని వరకట్న వేధింపుల కేసును క్లోజ్ చేశారు’ అని ఆరోపించారు.
ఆదిత్రానికి పోలీసులు న్యాయం చేస్తారా లేదా అన్నది



వేచి చూడాల్సి ఉంది.....!

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 10/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక ముగ్గుళ్ళ గ్రామం నందు భారతీయ జనతా పార్టీ నాయకులు వివిధ ఆలయాల నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై అత్యధిక కాలం (సుమారు 4,399 రోజులు) నిరంతరాయంగా ప్రధానిగా కొనసాగిన నేతగా జవహర్లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించారు. సుపరిపాలన అందిస్తున్న మోడీ ఆయురారోగ్యాలతో, దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమం బిజెపిఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ ఆధ్వర్యంలో జరగగా, మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు మట్టాడి రామ తులసి దేవి, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు పోటినూరి శివ, ఆర్టిఐ సెల్ కన్వీనర్ నుదునూరి పోశియ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలారం గ్రామంలో 50 లక్షలతో చెరువుఅభివృద్ధికి వాటర్ షెడ్ ద్వారా నిధులు మంజూరు





**జిల్లా ఇంచార్జి ,జన సముద్రం న్యూస్ ,జూన్ 10**
కొయ్యూరు మండలం అల్లూరి జిల్లా పాడేరుకూటమి ప్రభుత్వం ద్వారా, నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి చేతుల మీదుగా, బాలా రం చెరువు 50లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది ఈ చెరువుని పర్యాటక ప్రాంతముగా మరియు చెరువులో పర్యాటకులు బోట్ లో తిరగటానికి సంచారం చేయటానికి,చుట్టు పూల మొక్కలు వాకింగ్ పార్కు చేసి అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం తో గిడ్డి ఈశ్వరి బాలారం లో 50 లక్షలతో నిధులు మంజూరు చేయడం జరిగింది
తదుపరి మండల బాడీ సమావేశం నిర్వహించడంజరిగింది ఈ సమావేశం లో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోలుపర్తి గోవిందు మాస్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి బుధవారం యూనిట్ ఇంఛార్జి బూత్ కన్వీనర్ లు మీటింగ్ జరగాలి. రెండో బుధవారం మండల స్థాయి సమావేశం క్లస్టర్ లు. యూనిట్ గ్రామ కమిటీ అధ్యక్షులు కలిసి సమావేశం నిర్వహించడం మూడో బుధవారం నాయకులతో కలిసి నియోజవర్గ స్థాయి సమావేశం జరగాలి 4వ బుధవారం పార్లమెంట్ స్థాయి సమావేశంలో సమావేశం నిర్వహించాలని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిసేసి సర్పంచు ఎంపీటీసీలను గెలిపించాలని ఆయన అన్నారు .
ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీడి లాలం సీతయ్య. డబ్ల్యూ పి ఓ శంకర్. ఏపీఓ అప్పలరాజు. నాయకులు తోట దొరబాబు. కాకురి చంద్రావు. పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చలి మంగతల్లి.కోఆపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ . డైరెక్టర్ కూనిశెట్టి జోగారావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి. బండారు సాంబమూర్తి. బంటు లక్ష్మణ్ గాడి శ్రీరామ్ మూర్తి. మేడిపోయిన సత్తిబాబు. కూణిశెట్టి చంద్రావు

## ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సుకు హాజరైన బిజెపి నాయకులు

**కుక్కునూరు ది 10 జూన్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**
భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఎస్ఐఆర్ ప్రోగ్రాం యొక్క అవగాహన సదస్సు ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలంలోని పొంగుటూరు లో నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం ఆర్డిఓ వారిచే ఖుతీస్రవ్ నియోజకవర్గంలో గల తాసిల్దార్లు ఎంపీడీవోలు బిఎల్వోలు అన్ని పార్టీల బిఎల్ఎ 1 లు బిఎల్ఎ 2 లు అన్ని పార్టీల ప్రముఖ నాయకుల చే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ అనే ప్రోగ్రాం ద్వారా నూతన ఓట్లు నమోదు డూప్లికేట్ ఓట్ల తొలగింపు





మరణించిన వారి ఓట్ల తొలగింపు స్థానికంగా లేని వారి ఓట్ల తొలగింపు కార్యక్రమం ఏ విధంగా చేయాలి 18 సంవత్సరాల నిండిన ప్రతి వ్యక్తి కచ్చితంగా ఓటు హక్కును కలిగి ఉండాలని ఈ కార్యక్రమాలన్నీ ఏ విధంగా బిఎల్వోలు బిఎల్ఎ ల సహకారంతో నిర్వహించాలో సమగ్రంగా అవగాహన కల్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఎల్ఏ 2 లు అన్ని పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.
ఈ సమావేశమునకు కుక్కునూరు మండల కేంద్రం నుండి ఏలూరు జిల్లా బిజెపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, బిజెపి పార్టీ కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, వేలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి బాలకృష్ణ, మండల స్థాయి అధికారులు మండలంలోని బిఎల్వోలు పాల్గొనడం జరిగింది.

## రీ-సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణశీకి కుర్మనాథ్
- రీసర్వే ఆకస్మిక తనిఖీలో సూచనలు చేస్తున్న రాష్ట్ర సర్వే సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్

**నెల్లూరు, జూన్ 10, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతు లను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని, ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ (సర్వే, సెటిల్మెంట్ అండ్ లాండ్ రికార్డ్స్) రోణంకి కూర్మనాథ్ అన్నారు. బోగోలు మండలం అల్లిమడుగు గ్రామం మరియు దగదర్తి మండలం మనుబోలుపడు గ్రమలకు సంబందించి బోగోలు, దగదర్తి మండలల తహసీల్దార్ల కార్యాలయలలో జరుగుతున్నా రీ సర్వే విలేజ్ సర్వేయర్ లాగిన్, విలేజ్ రెవెన్యూ అధికారి లాగిన్ లను బుధవారం ఆయన జిల్లా రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వే పనులు తప్పులుగా జరుగుతున్నాయని ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయి పరిశీలనకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.
రైతులకు ఇచ్చిన నోటీసులను పరిశీలించిన ఆయన



72 గంటల ముందు రైతులకు సమాచారమివ్వాలని తెలియచేసారు.
సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతు లేదా కుటుంబసభ్యులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా సరిహద్దుల నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతు చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారంతప్పనిసరిగా అందించేలా చూడాలన్నారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన రీసర్వే 1.0 లో భూ సరిహద్దుల నిర్ణయం, భూ వివరాలు తప్పులుగా నమోదవడంతో పాటు జాయింట్ ఎల్పీ నంబర్లు లాంటి చాలా ఇబ్బందులను రైతులు ఎదుర్కొన్నార న్నారు. భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీ సర్వే 2.0 నిర్వహిస్తున్నామన్నారు. రీ సర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతు చూపించిన హద్దుల ప్రకారం భూ వివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈకే వైసీ చేయించడం ద్వారా రైతు సమక్షంలో సర్వే నిర్వహించడంతో పాటు రైతులకు అన్ని విధాలా సమాచారం అందిస్తూ ఎక్కడారైతులుఇబ్బంది పడకుండా చేస్తున్నామన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హిస్తున్న రీసర్వేల్లో ఫేజ్-1లో 628, ఫేజ్-2 లో 748, ఫేజ్-3 లో 729, ఫేజ్-4 లో 1645, ఫేజ్-5 లో 1343 గ్రామాల్లో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2, 800 టీమ్స్ తో అత్యాధునిక రోవర్స్ తో సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. క్షేత్ర స్థాయిలో భూవివరాలు, డాక్యుమెంట్ పరంగా గల వివరాలను రైతుల సమక్షంలోనే సరిపోల్చుతూ ఇకముందు ఎటువంటి భూవివాదాలకు తావులేకుండా రైతు సంతృప్తి చెందే విధంగా రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో సర్వే డి డి నాగశేఖర్, ఏ డి కృష్ణకుమార్, బోగోలు, దగదర్తి మండలాల తహసీల్దార్లు ఇతర రెవిన్యూ మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటిన..

### మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు, శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల,జూన్10;**
శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 3 గంటలకు మాచర్ల పిడబ్ల్యూడి కాలనీలో గల జడ్పీ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం దగ్గర మొక్కలను నాటినట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు కేంద్రీయ విద్యాలయం కమిటీ సభ్యులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛభారత్ సంకల్పంతో స్వర్ణాంధ్ర , స్వచ్ఛ్ ఆంధ్ర ధ్యేయంగా స్వచ్ఛ మాచర్ల ,గ్రీన్ మాచర్ల సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గోవిందరెడ్డి తెలిపారు .మానవసేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క స్ఫూర్తితో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యొక్క స్ఫూర్తి తో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ప్రతి ఆదివారం కూడా నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు , మెట్టు గోవిందరెడ్డి ,ఏ.గౌతమి కలిసి మొక్కలను నాటి సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్కూల్స్ ,కాలేజీలు, దేవాలయాలు ,చర్చి, మసీదులలో పిచ్చి మొక్కలను తొలగించి ఆవరణ మొత్తం శుభ్రం చేసి పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటటం చాలా గర్వించదగ్గ వవిషయమన్నార మా మున్సిపల్ శాఖ సహకారంగా మేము టీ గాడ్స్ ఏర్పాటు చేసి సేవా సమితి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏ ఈ గౌతమి ,సచివాలయ సిబ్బంది, కార్మికులు మరియు శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు కండ్లకుంట అంగన్వాడీ టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, కళ్యాణి, రిటైర్డ్ హెడ్మాస్టర్స్ అందుగుల చంద్రయ్య, ముత్యాల పాపి రెడ్డి,పి.హరిబాబు ,ప్రభుత్వ ఉపాధ్యాయులు గంద్రకోట శివసుందర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, పల్నాడు జిల్లా, జూన్ 10;**

నందమూరి నటసింహం, అన్న ఎన్టీఆర్ ఆశయ సాధకులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కారంపూడిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ కు కేక్ తినిపించారు.





# దండబాడు యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ

## యువకులతో కలిసి ఆటలో పాల్గొన్న జనసేన మండల అధ్యక్షులు చిట్టం మురళి







**అనంతగిరి జనసముద్రం న్యూస్ జూన్ 11**

యువత క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి అన్నారు. అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ పరిధిలోని దండబాడు గ్రామంలో యువత అభ్యర్థన మేరకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ పంచాయతీ నాయకులు రామారావు, బొంజోబాబు, కిల్లో లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ యువతకు వాలీబాల్ తదితర క్రీడా సామగ్రిని అందజేసి వారికి ప్రోత్సాహం కల్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చిట్టం మురళి, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థాయికి చేరుకునే సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు.

ప్రత్యేక ఆకర్షణగా, వాలీబాల్ కిట్ల పంపిణీ అనంతరం చిట్టం మురళి యువకులతో కలిసి సుమారు 10 నిమిషాల పాటు వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. యువతతో కలిసి ఆటలో పాల్గొనడంతో గ్రామంలో సందడి నెలకొంది. యువకులు ఆయనతో కలిసి ఆట ఆడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామ యువత మాట్లాడుతూ తమ అవసరాన్ని గుర్తించి క్రీడా సామగ్రిని అందించిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యువతకు క్రీడల పట్ల మరింత ఆసక్తిని పెంపొందించే ఈ కార్యక్రమం దండబాడు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# గ్రామీణ వృత్తిదారులకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేయూత.







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం**
**ప్రతినిధి. సుబ్రమణ్యం.జూన్.10.**

పల్లెల్లోని గ్రామీణ వృత్తిదారులకు మెయిల్ సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో చేయూతను అందిస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధులు చింతయ్య, రఘురాం తెలిపారు.

మండలంలోని పి4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ సంస్థ అధినేత క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సహకారంతో ఏపీ ఎంఏఎస్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం పరిధిలోని డోకిపర్రు గ్రామానికి చెందిన వీరి కుటుంబాలకు మేలు చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామానికి చెందిన తానేటి తాతారావుకు రూ.70వేల విలువైన గేదెల యూనిట్‌ను జీవనోపాధి సహాయంగా అందజేయడం జరిగింది. అలాగే పోలిమెట్ల నాగమల్లేశ్వరి రూ.42,300 విలువగల గొర్రె పిల్లలను జీవనోపాధి సహాయంగా అందించడం జరిగింది.

ఈ సందర్భంగా బంగారు మిత్ర గంగాభవాని, టీఓటీ జయశ్రీ, నవీన్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జీవనోపాధి సహాయం ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి, స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ జీవనోపాధి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

మెయిల్ క్రిష్ణారెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం వారి కుటుంబాలకు ఆనందకరమైన చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచింది.

# బడి పిలుస్తుంది రండి





- ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య
- ఎస్ ఎస్ సి ఫలితాలే నిదర్శనం
- ప్రభుత్వ బడులలో మీ పిల్లలను చేర్పించండి
- బడి పిల్లలతో ర్యాలీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 10:**

ప్రభుత్వ బడులలో మీ పిల్లలను చేర్పించి ప్రభుత్వం ద్వారావచ్చేప్రయోజనాలనుపొందాలనిప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి తల్లిదం డ్రులకు సూచించారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా బుధవారం “బడి పండుగ“ కార్యక్రమాన్ని . రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లెక్కల జమాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదం డ్రులతో ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థులకు తల్లికి వందనం తో పాటు ఫీజు లేని ఉచిత విద్య, పాఠ్య, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగు, యూనిఫామ్, బూట్లు వంటివి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నా రు. నాణ్య మైన రుచికరమైన మెనూ తో కోడి గుడ్డు తో మధ్యాహ్న భోజనం, రాగి జావ వంటివి ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్నాయని తెలిపారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వేదం రాజారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, శిక్షణ పొంది న ఉపాధ్యాయులు, ఇంగ్లీష్ మీడియం అందుబాటులో ఉన్నాయి. దీంతో తల్లిదండ్రులు అనవసరంగా వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలల వైపు పరుగులు తీయాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ర్యాలీ చేశారు

ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు హిమబిందు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను ఉచితంగానే అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి చిన్నారి విద్యావకాశాలను మరింత బలోపేతం చేయాలని విద్యాశాఖ పిలు పునిస్తోంది అని అన్నారు

ఈ కార్యక్రమంలో సుగుణ కుమారి , మహబూబ్ ఖాన్, మహేశ్వర్ రెడ్డి , సురేష్ కుమార్ , కృష్ణకుమారి , కవిత రహమతునిషా, వరలక్ష్మి నరసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సర్వోదయ కార్యక్రమాల్లో మహిళా యువత భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలి

- సర్వోదయ జాతీయ అధ్యక్షులు అవినాష్ కక్కడే
- జాతీయ ట్రస్టీ షేక్ హుస్సేన్ ల ప్రకటన

**జనసముద్రం న్యూస్,బెంజ్ సర్కిల్,**
**విజయవాడ,(విశాఖ బ్యూరో),జూన్11,**



వర్కింగ్ కమిటీ సమావేశాలను ఉత్సాహంగా ప్రారంభించారు,,సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయుడు అధ్యక్షత వహించారు,,మరియు మరణించిన సర్వోదయ సభ్యులకు నివాళి గా మౌనాన్ని పాటించారు,,రాష్ట్ర సర్వోదయ ప్రధాన కార్యదర్శి దీనబంధు ఇంత వరకు జరిగిన సర్వోదయ కార్యక్రమాల నివేదికను చదివి వినిపించారు,,రాంబాబు నాయుడు సర్వోదయ సభ్యులు ఏ విధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి అనేది వివరించారు,,ప్రజా సమస్యలపై పోరాటం చెయ్యడం వలన సర్వోదయ పట్ల ఒక గుర్తింపు ఉంటుంది అని చెప్పారు,,హాజరయిన సభ్యులు అందరూ పోరాట పటిమను అలవాటు చేసుకోవాలని చెప్పారు,,ఈ సభకు హాజరైన సభ్యులను ముఖ్య అతిధులుగా పాల్గొన్న జాతీయ నాయకులు అవినాష్ కక్కడే కు హుస్సేనుకు పరిచయం చేశారు రాంబాబు నాయుడు,,విశాఖ జిల్లా సర్వోదయ అధ్యక్షులు డాక్టర్ వెమాలీ త్రినాథ్ జిల్లాలో తాము నిర్వహించిన కార్యక్రమాల్ని భవిష్యత్తులో తాము చేయబోయే కార్యక్రమాలు నీ వివరించారు,,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నాయుడు తమ జిల్లా పరిస్థితిని చేయబోయే కార్యక్రమాలను హిందీ లో వివరించారు,,,,నెల్లూరు జిల్లా నాయకులు సర్వోదయ కార్యక్రమాల్లో ప్రజలు పోలీసులా భాస్వామ్యం తో నిర్వహిస్తున్నాం అని చెప్పారు,,

చిత్తూరు జిల్లా నుంచి రమేష్ కుమార్ తమ జిల్లా నివేదికను చెప్పారు,,చిత్తూరు జిల్లా సర్వోదయ కమిటీని ప్రారంభించి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని చెప్పారు,, గాంధీ జయంతి రోజున పేదలకు పళ్ళు పంచడం జరిగిందని

చెప్పారు,,తూర్పు గోదావరి జిల్లా నుంచి సర్వోదయ జిల్లా కార్యదర్శి కలపాల శేషు తమ జిల్లా నివేదికను చెప్పారు,,రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తాము కార్యక్రమములు నిర్వహిస్తున్నామని చెప్పారు,,తాము ఆర్థికంగా కొద్దిగా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పారు,,కాకినాడ జిల్లా నుంచి ధర్మారావు హాజరయ్యారు,,ఎన్టీఆర్ జిల్లానుంచి నెట్టిమీ శ్రీనివాసరావు తమ జిల్లా లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు,,ఇబ్రహీం పట్నం నుంచి విజయవాడ కు వొచ్చే భారీ వాహనాల రాకపోకాల వలన వెలువడే కాలుష్య ధూళి పై తాము పోరాటం చేస్తున్నాం అని చెప్పారు,,,కృష్ణ జిల్లా ప్రెసిడెంట్ కాళి తాము నిర్వహించే కార్యక్రమాలను వివరించారు,,

తాము రెండు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు,,అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జిల్లా కమిటీలకు కొన్ని సూచనలు సలహాలను అందించారు,,మీ జిల్లాల నిర్వహించే కార్యక్రమం లను సోషల్ మీడియా ద్వారా రాష్ట కమిటీకి తెలియపరిచరు,,,సహాయ కార్యదర్శి ప్రదీప్ దాస్ మాట్లాడారు,,అందరూ రాష్ట్ర అధ్యక్ష లకు సహకరించాలని కోరారు,,రాష్ట మహిళా అధ్యక్షురాలు అందరూ కలసికట్టుగా పని చేయాలి అని చెప్పారు,,అప్పట్లో ఆచార్య వినోభ భావే దేశవ్యాప్తంగా ఉదారంగా భూదాన్ భూములను సేకరించారు,,అని చెప్పారు,

,కానీ ఈ రోజున భూదాన్ భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నారని చెప్పారు అధ్యక్షులు రాంబాబు నాయుడు చెప్పారు,

,అనంతరం సర్వోదయ జాతీయ కార్యదర్శి అవినాష్ కక్కడే సభను ఉద్దేశించి మాట్లాడారు,,గాంధీ సిద్ధాంతాలను ఆచార్య వినోభబ్వే వ్యాప్తి చేస్తూ దేశ వ్యాప్తంగా భూములను సేకరించడం జరిగింది అని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పోచంపల్లి లో కూడా భూములను సేకరించడం జరిగినది అని చెప్పేరూ,సర్వోదయ సభ్యులు యువతను మహిలలను సమీకరించుకుంటూ కార్యక్రమాలను చేయాలని చెప్పారు,, మహిళలతో యువత తో కమిటీలను ఏర్పాటు చేయాలని యువతే మన దేశానికి భవిష్యత్తు అని చెప్పారు,,రాజ్యాంగం అందరికీ సమానం గా హక్కులను కల్పించింది అని చెప్పారు,,ప్రతి ఒక్క భారతీయుడు ఆ హక్కులను పరిరక్షించి ఉత్తమ పౌరులుగా ఉండాలీ అని చెప్పారు,,మనం మత విశ్వాసాలను మన ఇంటిలో మాత్రమే ఆచరించాలి అని చెప్పారు,,బయట మాత్రం మన అందరం భారతీయులం అనే భావంతో ఉండాలి అని చెప్పారు,,

అనంతరం సర్వోదయ ట్రస్టీ ఆంధ్రా తెలంగాణ ఇంచాజి నాయకులు హుసేన్ సభను ఉద్దేశించి మాట్లాడరూ,,నరేంద్ర మోడీ పాలన పుణ్యవ అని దేశంలో టీ 20రూపాయలు అయిపోయిందని చెప్పారు,,

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉండేటప్పుడు సర్వోదయ ఉద్యమం బలంగా ఉండేదని చెప్పారు,,, మళ్ళీ అదేస్థాయిలో ఆంధ్రప్రదేశ్ లో సర్వోదయ ఉద్యమం అభివృద్ధి చెందాలి అని చెప్పారు,,

నాగపూర్ లో జరిగే మాహసభల్లో ఇక్కడికి వొచ్చిన సభ్యులు అందరూ పాల్గొనాలి అని చెప్పారు,

,సర్వోదయ రాష్ట కార్యదర్శి దీన బందు అవినాష్ కక్కడే, హుస్సేన్ చెప్పిన విషయాలను తెలుగులో అనువాదించి వివరించారు,,

ప్రతి ఒక్కరు ఖాదీ దుస్తులను ధరించాలి అని కోరారు,, ఈ కార్యక్రమామూలో రాష్ట్ర కమిటీ సర్వోదయ నాయకులు జిల్లా నాయకులు మరియు సర్వోదయ విశాఖ జిల్లా కమిటీ సభ్యుడు బి యం కే మహేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు,,,

# రామన్నపాలెం లో అగ్ని ప్రమాదం



- అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బొమ్మిడి నాయకర్
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ





**మొగల్తూరు జూన్ 10 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామం పిప్పల వారి తోట ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితుల్లో ఇల్లు అగ్నికి ఆహుతైన ఘటన విషయం తెలుసుకున్న

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఆయన, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# అమరావతి పునర్నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం యాగంటి మల్లికార్జున రావు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 10**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తోంది. గతంలో నిర్లక్ష్యానికి గురైన అమరావతి రాజధానికి మళ్లీ జీవం పోసి, ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే మహత్తర కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేస్తోంది.

అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రాజధాని నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతుండటం రాష్ట్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపుతోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుంది...

కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రహదారులు, జాతీయ రహదారులు, వంతెనలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులు వేగంగా సాగుతుండటంతో ప్రజల ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి.

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇంటింటికీ కొళాయిల ద్వారా నీటి సరఫరా కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది. గ్రామాల్లో జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది..

పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అండగా నిలుస్తూ ఎన్టీఆర్ పింఛన్ పథకం ద్వారా సామాజిక భద్రతను మరింత బలోపేతం చేసింది. రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. అదే విధంగా ప్రజలపై భారం తగ్గించేలా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టి ప్రజాహిత నిర్ణయాలను అమలు చేస్తోంది...

అభివృద్ధి సంక్షేమం అనే రెండు చక్రాలపై కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోంది. పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, అమరావతి నిర్మాణం వంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును సుసంపన్నంగా మార్చనున్నాయి.

రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని కోరుతున్నాను. అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని వెల్లడించారు...

యాగంటి మల్లికార్జున రావు.
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

# సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపం లో జరిగిన వెస్టీజ్ కంపెనీ మీటింగ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 10;**

మాచర్ల పట్టణం లోని రైల్వేస్టేషన్ రోడ్డు లో గల సీతారామచంద్రస్వామి కళ్యాణ మండపం నందు బుధవారం ప్రముఖ మార్కెటింగ్ కంపెనీ అయిన వెస్టీజ్ కంపెనీ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో ఎమ్మెస్సార్ సార్ పాల్గొని మార్కెటింగ్ రంగంలో ఎలా రాణించాలో తన అద్భుతమైన మార్కెటింగ్ టిప్స్ ను అందించారు. ఈ మీటింగ్ కి అధిక సంఖ్యలో ప్రజలు, ఏజెంట్లు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ సార్ శివ సార్(ఆర్మీ సార్), ఉన్నం వెంకటేశ్వర్లు సార్, పచ్చిపాల నాగయ్య సార్ టీంతో సరదాగా ఫోటోలు దిగటం జరిగింది.



# ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి

**- పెండింగ్ పనులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.**
**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.**
**- ప్రశాంతంగా నెల్లూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం**







**నెల్లూరు, జూన్ 10 : జన సముద్రం జిల్లా**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రహదారుల మరమ్మత్తులు, సచివాలయ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.
బుధవారం నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, సిఇవో శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జడ్పీటీసీలు, ఎంపిపిలు, అధికారులు హాజరయ్యారు. తొలుత సమావేశంలో పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా విద్యాశాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సభలో చర్చించారు. ప్రధానంగా పలు ప్రధాన రహదారుల మరమ్మత్తులు, నూతన రోడ్ల మంజూరుపై సభ్యులు ప్రశ్నించారు. ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో ఎక్కువగా సచివాలయాల బిల్డింగులు అసంపూర్తిగా
ఉన్నాయని, బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నాయని, నాడు నేడు కింద పాఠశాలలో చేపట్టిన పనులు కూడా మధ్యలో నిలిచిపోయి ఉన్నాయని పలువురు సభ్యులు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. తమకు మరో మూడు నెలలు మాత్రమే సమయం ఉందని... ఈ సమయంలో గా తాము ప్రస్తావించిన సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు జడ్పిటిసిలు కోరారు.
నూతనంగామంజూరైనఆరోగ్యకేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశం సజావుగా జరిగిందని తెలిపారు. మరో మూడు నెలల్లో జిల్లా ప్రజా పరిషత్ పాలక మండలి పదవీ కాలం ముగుస్తుందని, బహుశా మరొక సమావేశం జరిగే అవకాశం ఉందని, మొట్టమొదటి జిల్లా పరిషత్ సమావేశంలో తాను పాల్గొన్నానని, చివరి సమావేశంలో కూడా తాను పాల్గొని జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లా పరిషత్ చేసిన సేవలను గుర్తు చేసుకోవడంలోపాలు పంచుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా పరిషత్ సాధారణ సమావేశంలో సభ్యులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని, కొన్ని సమస్యలపై డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రధానంగా రహదారుల మరమ్మత్తులపై సభ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.
సచివాలయాలను పూర్తిస్థాయిలో నిర్మించడం, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పాఠశాలలు మొదలైన అంశాలపై కూడా చర్చించామని, వీటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.
కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తుందన్నారు.
కోవూరు నియోజకవర్గంలో చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు భోజనం తినడానికి సరైన వసతులు లేవన్నారు.
పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.
నియోజకవర్గంలో చాలా చోట్ల వంట గదులు భోజనశాల లను సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనాన్ని అధికారులు బాధ్యతగా తీసుకొని చేపట్టాలన్నారు. వంటలు వడ్డించేటప్పుడు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ కాలనీ లు ఎక్కువ ఉంటాయని, ఆయా ప్రాంతాల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, స్మశానాలు గడిచిన 24 నెలలుగా చాలా ప్రాంతాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఇంకా చాలా వరకు చేయాల్సి ఉందన్నారు. వాటికి సంబంధించిన పనులకు జడ్పీ నిధులు మంజూరు చేయాలని కోరారు.
జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూలి సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను ఆయాశాఖాలఅధికారులువెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా రహదారులసమస్యలపైప్రత్యేకదృష్టిసారించాలన్నారు.
ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ ఈ కోటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయభాస్కర్, డిఇఓ ఆర్ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, డి ఆర్ డి ఎ పి డి నాగరాజు కుమారి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి, జలవనరులశాఖ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి కేంద్రం భారీ వరాలు

**- రూ. 2,533 కోట్లతో ఉద్యోగుల కార్యాలయాలు, నివాసాల ఏర్పాటు**
**- నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**జనసముద్రం ఉమ్మడి గుంటూరు జిల్లా జూన్ 10 :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ అమరావతిలో అత్యంత భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే క్రమంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం మరియు పరిపాలనా సౌలభ్యం కోసం మొత్తం రూ. 2,533 కోట్లకు పైగా వ్యయంతో రెండు భారీ ప్రాజెక్టులను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని అమరావతి అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.
సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ పూల్ ఆఫీస్ అకామడేషన్ (CGGPOA)లో రూ. 1,299.08 కోట్ల అంచనా వ్యయంతో 23.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక కార్యాలయ భవనాలను నిర్మించనున్నారు. ఇవి అమరావతిలో పనిచేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమగ్ర పరిపాలనా వసతి కల్పిస్తాయన్నారు. జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (GPRA)లో రూ. 1,234.91 కోట్ల అంచనా వ్యయంతో 31.30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉద్యోగుల కోసం ఆధునిక నివాస సముదాయాలను ఏర్పాటు చేయనున్నారన్నారు. ఈ గృహాలు అన్ని రకాల సౌకర్యాలతో నిర్మితమవుతాయని తెలిపారు.
ఈ రెండు ప్రాజెక్టులలో దివ్యాంగజనులకు పూర్తిగా బ్యారియర్-ఫ్రీ అంటే అడ్డంకులు లేని వాతావరణంలో నిర్మించడం. అందరికీ సమాన అవకాశాలు, సౌకర్యాలు అందించే విధంగా ఆధునిక ప్రమాణాలతో వీటిని రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశ అమరావతి ప్రాంతానికి భారీ ఉపాధి అవకాశాలను తీసుకురానుంది. ప్రతి ఏటా సుమారు 14 లక్షల మాన్-డేస్ పని దినాలు ఏర్పడతాయని తెలిపారు దీనివల్ల స్థానిక యువత, కార్మికులు, చిన్న కాంట్రాక్టర్లకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూరుతుంది. నిర్మాణ రంగంతో పాటు అనుబంధ పరిశ్రమలకు కూడా ఇది ఊతమిస్తుందన్నారు.
ఈ రెండు ప్రాజెక్టులు అమరావతిని నిజమైన ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేగవంతం అవుతుందని, అమరావతి రాజధాని నగరం త్వరలో పూర్తి రూపం సంతరించుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోదీ 12 ఏళ్ల పాలన.. ద్వారకాతిరుమల శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 10**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**



భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుస్థిర విజయవంతమైన పాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశం మరింత అభివృద్ధి పథంలో పయనించాలని, ప్రధాని మోదీ నాయకత్వం ఇలాగే కొనసాగాలని స్వామి వారిని ప్రార్థించారు.
ఈ సందర్భంగా ద్వారకాతిరుమల యువ మోర్చా అధ్యక్షులు రాయపాటి ఎన్.వి. శివరాజు చౌదరి మాట్లాడుతూ... "2014 మే 26న బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు మోదీ అసాధారణ అభివృద్ధిని సాధించారు. వందే భారత్ రైళ్లు, నూతన పార్లమెంటు భవనం, అటల్ సేతు నిర్మాణం, రికార్డు స్థాయిలో జాతీయ రహదారులు, విమానాశ్రయాల ఏర్పాటు దేశ ముఖచిత్రాన్ని మార్చేశాయి. డిజిటల్ ఇండియా, యూపీఐ లావాదేవీలతో ప్రపంచానికే భారత్ దిక్సూచిగా నిలిచింది" అని కొనియాడారు. పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన వంటి పథకాలు అట్టడుగు వర్గాలకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పించాయని శివరాజు చౌదరి పేర్కొన్నారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి, ఉగ్రవాదంపై కఠిన వైఖరి ప్రజల్లో పాలనపై నమ్మకాన్ని రెట్టింపు చేశాయని ఆయన తెలిపారు.
మోడీ పరిపాలన ప్రజలకు మరింత కాలం పొందాలని ఆకాంక్షిస్తూ,నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలక వీరస్వామి, ఏఎంసీ డైరెక్టర్ సత్యకుమార్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తాండ్ర సందీప్, మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు పాకలపాటి మంగతాయారు, ఓబీసీ జిల్లా కార్యదర్శి మిడత నాగేశ్వరరావు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లాడ ఉమామహేశ్వరి, కిషన్ మోర్చా అధ్యక్షులు జంగా కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు అబ్బ దాసరి నాగు తదితరులు పాల్గొన్నారు.

# మాలేపాడు లో దారి సమస్య మళ్లీ మొదలైంది

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 10:-**



మదనపల్లి మండలం, మాలేపాడు లో బుధవారం దారి సమస్య మళ్లీ మొదలైంది. టిడిపిలోని రెండు వర్గాల మధ్య గొడవ తారాస్థాయికి చేరింది. దీంతో వారు ఒకరిపై మరొకరు పోటీపడి 13 పల్లెలకు వెళ్లే ప్రధాన రహదారిని చెట్ల మొద్దులు, ముళ్ళకంపలు రోడ్డుకు అడ్డంగా వేసి రాకపోకలను స్తంభింప చేశారని అక్కడి గ్రామాల బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహ్మద్ హుస్సేన్ కి సంఘీభావం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూన్ 10;**

పని ఒత్తిడి కారణంగా మరణించిన మహమ్మద్ హుస్సేన్ కి సంఘీభావంగా బుధవారం పలనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసి తదుపరి పలనాడు జిల్లా డిఆర్ఓ కె.అద్దయ్య కి రిప్రజెంటేషన్ ఇవ్వడమైనది. మరియు గ్రామ రెవెన్యూ అధికారులు సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని రెవెన్యూ శాఖ కు చెందిన పనులను మాత్రమే విఆర్ఓలతో చేయించమని వేరే శాఖల పనులను వీఆర్వోలకు అప్పగించవద్దని ఆ విధంగా మాపై పని ఒత్తిడి తగ్గించాలని డిఆర్ఓ తో మాట్లాడడమైనది. అందుకు డిఆర్ఓ అద్దయ్య స్పందించి సదరు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టిలో పెడతానని హామీ ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆరుమళ్ళ నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవి రఘునాధ బాబు, జిల్లా ట్రెజరర్ షేక్ అబ్దుల్ నబీ, గురజాల డివిజన్ అధ్యక్షులు కడియం రాజు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి బుధవారం గుంటూరు వాస్తవ్యులు ఎర్రం శెట్టి సూరి కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ ఐవి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# టీడీపీ ఆఫీసులో జరిగిన ముఖ్య సమావేశం





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 10;**

రాష్ట్ర టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు
జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచన మేరకు...మాచర్ల పట్టణం లోని నెహ్రూ నగర్ బోటు మీద వున్న టిడిపి కార్యాలయంలో ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ సీనియర్ నాయకులు యనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు,టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ లు,యూనిట్ ఇన్‌చార్జ్ లు,బూత్ ఇన్‌చార్జ లు,వార్డ్ అధ్యక్షులు,టిడిపి కార్యకర్తలు,టిడిపి మహిళలు పాల్గొన్నారని క్లస్టర్ 3 మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలియజేశారు.

# అభివృద్ధి బాటలో గోపాలపురం..
# రెండేళ్ల పాలనపై ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమీక్ష.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ద్వారకా తిరుమల మండలం మారంపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం
నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ నివాసం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ, గడిచిన రెండేళ్లలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని, అన్ని వర్గాల ప్రజలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.
తక్కువ కాలంలోనే నియోజకవర్గంలో గణనీయమైన మార్పులు తీసుకురాగలిగామని ఆయన పేర్కొన్నారు.
మిగిలిన మూడు సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి, రాష్ట్రంలోనే 'గోపాలపురం'ను నంబర్ వన్ స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమన్వయంతోనే క్షేత్రస్థాయిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, జడ్పిటిసి శామ్యూల్, ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మాజీ సొసైటీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు, గోపాలపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, మండల పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్, నాదెళ్ల వేణు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మాదిగ కులస్తులు విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చదువుతోని సాధ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండలం జూన్ 10వ తేదీ 2026 బుధవారం జనసముద్రం న్యూస్**



అమడగూరు మండలం లోనే మహమ్మదాబాద్ ఎస్సీ దళిత కాలనీ ఆర్డిటి కమ్యూనిటీ హాల్ ఆవరణంలోనే ఆమడగూరుమండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల కమిటీ ఆధ్వర్యంలో గో టు ది విలేజ్ మాది కులస్తుల విద్యార్థులు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చదువుతోనే సాధ్యమని సమావేశం నిర్వహించారు

ముఖ్య అతిథులుగా. రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ శ్రీ సత్యసాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పలక ఆంజనేయులు ముఖ్య తత్తులుగా హాజరై వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు

వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా ప్రతి గ్రామంలోనూ ఎస్సీ దళిత కాలనీలోనే చదువు పట్ల అవగాహన కల్పించడంతో పాటు స్కూల్ విద్యార్థులు డ్రాప్ అవుట్ విద్యార్థులు తగ్గించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చదువు ద్వారా నిరూపించారని మహనీయులైన అంబేద్కర్ జ్యోతిరావు పూలే దామోదర సంజీవయ్య

అడుగుజాడల్లో నడిచి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ప్రతి దళితవాడ కాలనీలోనే విద్యార్థి యొక్క ప్రాధాన్యతను వివరించడంతోపాటు చదువు ద్వారా ప్రపంచాన్నే మార్చే శక్తి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు

అలాగే జులై ఏడో తేదీ ప్రతి గ్రామంలో ఉన్న పండుగలా వాతావరణంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం చేసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు

విద్యార్థులు ప్రోత్సహించడానికి విద్యార్థులు ప్రతిభ పురస్కారాలను అందించుకోవాలంటే కష్టపడి ఇష్టపడి చదవాలి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రేష్ట పథకము ఎస్సీ విద్యార్థులకు కేంద్ర విద్యాలయంలో చదవడానికి అవకాశం ఉందన్నారు

మన ఎస్సీ మాదిగ కులస్తులు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే అది చదువుతూనే సాధ్యమని తెలియజేశారు

గో టు విలేజ్ అనే కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని డాక్టర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు ఆదేశాల మేరకే జులై 7వ తేదీ తారీఖున ఎమ్మార్పీఎస్ దండోరా జెండాను అన్ని గ్రామాల్లో ఆవిష్కరించాలని

మే 25వ తేదీ నుండి జూలై 5వ తేదీ వరకు 40 రోజులు పాటు గో టు ది విలేజ్ ఎంఆర్పిఎస్ ఎం ఎస్ వి అనుబంధ సంఘాలు అందరి సహాయ సహకారాలతో విలేజ్ కార్యక్రమం విజయవంతం చేసినందుకుఆమడగూరుమండలం మహమ్మదాబాద్ గ్రామస్తులకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీకి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఇష్టపడి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని హాజరైన పలువురు వక్తలు కొనియాడారు

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కదిరి డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ నరసింహులు

ఆమడగూరు మండలం ఎమ్మార్పీఎస్ మహిళా మండల అధ్యక్షురాలు నిర్మలమ్మ యనమల సరస్వతి

ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సప్పిడి నరసింహులు పేట సురేష్ జి రామాంజనేయులు సీనియర్ సూర్య దినపత్రిక విలేఖరి దండు ఉత్తప్ప ప్రజాశక్తిరిపోర్టర్ గొందిపల్లి రమేష్

ప్రధాన కార్యదర్శి వానిల్ దొడ్డప్ప డీలర్ పిచ్చిల రెడ్డప్ప కానగా గంగాద్రి గుండ్లపల్లి రామానుజులు మహమ్మదాబాద్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్ము నంద కొమ్ము లక్ష్మీనారాయణ లక్ష్మీనరసమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమంలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి,

# రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 10, 2026:**



ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి 60 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం నిర్ణీత తేదీకి ముందుగానే 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో లారీలు, హమాలీల సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయడం అభినందనీయమని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ మహిళల గౌరవాన్ని పెంపొందించే విధంగా మహిళ శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయం కల్పించి వివిధ వ్యాపారాలలో ప్రోత్సహించడం జరుగుతుందని, ఆర్ టి సి అద్దె ఒప్పందంతో మహిళ సంఘాలకు బస్సులు అందించి అదనపు ఆదాయం పొందే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సోలార్ పవర్ ప్లాంట్ లు వంటి అనేక వ్యాపారాలలో మహిళలను భాగస్వామ్యలను చేయడం జరుగుతుందని, ఆర్ టి సి బస్సుల ద్వారా ఒక్కొక్క బస్సుకు 70 వేల రూపాయల ఆదాయం చేకూరుతుందని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

అనంతరం చెన్నూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అధికారులతో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ చెన్నూర్ లో 25 వేల మంది జనాభా ఉన్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. 10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడం జరిగిందని, సి సి రోడ్లు, మురుగు కాలువలు, సోలార్ హైమాస్ లైట్ల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో పోచమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, కూరగాయల, మాంసపు ఉత్పత్తుల మార్కెట్ ఏర్పాటు చేసి వ్యాపారులకు అవకాశం కల్పించడంతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

చెన్నూర్ నియోజకవర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 30 కోట్ల రూపాయలతో నీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి ఇంటింటికి త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ ప్రాంతంలో 15 సంవత్సరాల వరకు నీటి కరువు లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. మున్నూరు కాపు, ముదిరాజ్, మెరుగు, పద్మశాలి, అంబేద్కర్, మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ల ఏర్పాటుకు నిధులు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 2వ విడతలో నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసి 1 సంవత్సర కాలంలో టెండర్ ప్రక్రియ, నిర్మాణం చేపట్టి త్వరగా పనులు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. 100 పడకల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేపట్టి భవిష్యత్తు తరాలలో మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. విద్యా రంగంలో కేంద్ర నివేదికలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో మొదటి స్థానంలో ఉందని చెప్పేందుకు గర్వపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో 5 వేల మంది విద్యార్థులు చేరారని తెలిపారు. బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, మాత శిశు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, వైద్య పరికరాల ఏర్పాటుతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని, వాక్సినేషన్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయానికి మంజూరైన 4 చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించారు. ఒక్కొక్క వాహనం 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో 8 వాహనాలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం అందిన వాహనాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోనకల్ శాంతి నిలయం లో

# దివ్యాంగుల మధ్య మాగి ముఖేష్ పుట్టినరోజు వేడుకలు.





**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూన్ 10:-**

స్థానిక బోనకల్ శాంతి నిలయంలో బుధవారం నాడు అక్కడ నివసిస్తున్న దివ్యాంగుల మధ్య మాగి ఫౌండేషన్ ఫౌండర్ మాగి ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మాగి ముఖేష్ కుటుంబ సభ్యులు దివ్యాంగులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. శాంతి నిలయం నిర్వాహకులు మాగి ముఖేష్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ సెక్రటరీ మాగి ప్రశాంతి, మాగి ఫౌండేషన్ సభ్యులు మాగి యశ్వంత్, జిల్లా వాణి మండల రిపోర్టర్ జగదీష్, ప్రజా వేదిక మండల రిపోర్టర్ తెల్లబోయిన సుమన్, కొమ్మినేని భాస్కర్, వైయస్సార్సీపి బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేష్, రమేష్ సహకరించిన మిత్రులు కూరపాటి సురేష్, సర్దార్, తాళ్లూరి సురేష్, గ్రామ ఉపసర్పంచ్ రాజారావు, కొండ గోపి, మర్రి కరణం తదితరులు పాల్గొన్నారు.

# అక్కినపల్లి సాయిబాబా కు ఆర్థిక సహాయం



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, బుధవారం జూన్ 10:-**

బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం అందిన సమాచారం మేరకు అక్కినపల్లి సాయిబాబా కు గత కొంతకాలంగా అనారోగ్యం ఉండటం వలన గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ ఎస్కే చాంద్, బోయినపల్లి మురళి, హకీం గోవర్ధన్, నరసింహారావు, ఆజా వల్లంకొండా శీను, తదితరులు పాల్గొన్నారు.

# నేడు...ద్వారకాతిరుమలలో

# ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 'యోగాంధ్ర-2026' ఆలయ ప్రాంగణంలోని 'అనివేటి మండపంలో గురువారం ఉదయం 7:00 గంటల నుండి 8:00 గంటల వరకు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముఖ్యఅతిథిగా విచ్చేయనున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై, యోగాభ్యాసం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి పరిస్థితి విషమం

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూన్ 10:**

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలం ముదివేడు వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వృద్ధురాలి పరిస్థితి విషమించింది.

స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 70 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వృద్ధ మహిళను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడి ఉండడాన్ని గుర్తించా మన్నారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సకాలంలో బాధిత మహిళను



ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram